News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :279 | ఖమ్మం | మంగళవారం, నవంబర్ 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం

- దేశద్రోహి' ఆరోపణలపై రాహుల్ ఫైర్..
- మోదీకి బహిరంగ చర్చకు సవాల్!
- 'ఎవరూ దేశద్రోహులు? విదేశీ శక్తుల చేతుల్లో ఉన్నదెవరు?'
- ఏ సమయంలోనైనా.. ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం
- జవాన్లు ప్రధాని వ్యాఖ్యలను నమ్మలేదంటూ రాహుల్ వ్యాఖ్యలు



డీలిమిటేషన్ బిల్లు కోసమే పార్లమెంట్ ప్రారోగేషన్ ఆలస్యం

- బీజేపీపై కాంగ్రెస్ ఫైర్!
- 88 రోజులైనా ప్రారోగ్ కాని పార్లమెంట్ సమావేశాలు
- మోదీకి ఖర్గే నాలుగు లేఖలు రాసినా స్పందన లేదు
- అమిత్ షాకు సమయం ఇచ్చేందుకే జాప్యమంటూ జైరాం రమేశ్ ఆరోపణ

కేసీఆర్ తప్పులకు ప్రజలపై అప్పుల భారం

- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించాం
- సీఎం రేవంత్‌రెడ్డి
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం
- కాంట్రాక్టర్లకు 20వ తేదీలోపు బిల్లుల చెల్లింపు
- కొడంగల్ అభివృద్ధికి రూ.9,050 కోట్ల పనులకు శ్రీకారం



లగచర్ల/కొడంగల్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఒకప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, వాటి వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు సంబంధించి మూడేళ్లలోనే రూ.2 లక్షల కోట్లు చెల్లించామని వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడోరోజు పర్యటన కొనసాగింది. దుద్యాల మండలం పోలేపల్లిలోని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలతో కలిసి పాదయాత్రగా లగచర్లకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పన్నుల రూపంలో రాష్ట్ర - మిగతా3లో



ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

- చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని స్పష్టం చేసిన పీఎంఓ
- శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలకు సహకరించేందుకు భారత్ సిద్ధమని వెల్లడి
- యుద్ధాన్ని ముగించేలా ఇతర దేశాల నేతలతో భారత్ చర్చలు జరపాలని కోరిన జెలెన్‌స్కీ
- ఆహార భద్రత, ఇంధన రక్షణపై అన్ని పక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు జైశంకర్ స్పష్టీకరణ

పదేళ్లలోనే పెను మార్పు.. భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు



- 27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గిన పేదరికం
- తీవ్ర పేదరికం నుంచి బయటపడిన 49.6 కోట్ల మంది
- భారత్ పురోగతిని ప్రశంసించిన ప్రపంచ బ్యాంకు
- పేదల్లో 57 శాతం మంది ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోనే
- 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరిన కుటుంబాల ఖర్చు

వాయిదాల వలయంలో కృష్ణా, గోదావరి బోర్డులు!

- ఆరుసార్లు వాయిదా పడిన కేఆర్ఎంబీ భేటీ
- 20 నెలలుగా జీఆర్ఎంబీ సమావేశం లేదు
- పరిష్కారానికి నోచుకోని కీలక జల సమస్యలు



హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నదీ జలాల వివాదాలకు పరిష్కారం చూపాల్సిన కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల సమావేశాలు వాయిదాల పర్వంగా మారాయి. కీలక సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన భేటీలు పదేపదే వాయిదా పడుతుండటంతో జల వివాదాల పరిష్కారం మరింత జాప్యమవుతోంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం ఏకంగా ఆరుసార్లు వాయిదా పడగా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు - మిగతా3లో

88 రోజులుగా ప్రారోగ్ కాని పార్లమెంట్!



- 18 ఏళ్ల రికార్డు బద్దలు..
- 2008 నాటి 87 రోజుల రికార్డు బద్దలు
- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల కోసమేనా జాప్యం?
- ప్రారోగేషన్‌పై రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదు

తెలంగాణలో చివరి దశకు ఎస్ఐఆర్!



70 లక్షలకు పైగా ఓట్లు తగ్గే అవకాశం

2.61 కోట్ల ఓట్లకు ఆమోదం

మరో 25 వేల నోటీసుల విచారణ పెండింగ్

హైదరాబాద్

తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. నోటీసులు, అభ్యంతరాల పరిష్కారంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన తుది దశకు చేరడంతో రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకు 2,61,74,795 మంది ఓటర్ల పేర్లకు తుది జాబితా కోసం ఆమోదం లభించింది. మరో 25 వేల నోటీసులపై మాత్రమే విచారణ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మొ త్తం మీద రాష్ట్రంలో సుమారు 70 లక్షలకు పైగా ఓట్లు - మిగతా3లో



ఎర్రకోట పేలుడు తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం

- ఏడాదిలో 300 మందికి పైగా అరెస్టు
- విదేశాల నుంచి 73 మంది మోస్ట్ వాంటెడ్ నిందితుల అప్పగింత
- 'ప్రహార్' వ్యూహంతో నెట్‌వర్క్‌లపై నిఘా
- 'ప్రహార్'తో ఉగ్రవాదంపై ప్రత్యేక వ్యూహం

చారిత్రక బావులకు కొత్త ఊపిరి..



తెలంగాణలో బావుల పునరుద్ధరణకు 'మీ బావి' ఉద్యమం ప్రారంభం

వారసత్వ పరిరక్షణ సంస్థ అకర్మా ఆధ్వర్యంలో బృహత్ కార్యక్రమం

నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు బావులను జలవనరులుగా మార్చడమే లక్ష్యం

అవగాహన కల్పించేందుకు కేబీఆర్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్, చర్చాగోష్ఠి ఏర్పాటు

ఇప్పటికే పునరుద్ధరించిన బావులతో ఏటా 500 లక్షల లీటర్ల నీరు భూమిలోకి ఇంకుతోందని వెల్లడి

వాయిదాల వలయంలో కృష్ణా, గోదావరి బోర్డులు!



-మొదటిపేజీ తరువాయి

(జీఆర్ఎంబీ) సమావేశం కూడా పలుమార్లు వాయిదా పడింది. దీంతో రెండు నదులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చలు ముందుకు సాగడం లేదు.

వాయిదాల వలయంలో సమావేశాలు

రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ, ప్రాజెక్టుల నిర్వహణ, టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు వంటి కీలక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన బోర్డుల సమావేశాలే నిర్వహణకు నోచుకోవడం లేదు. భేటీల నిర్వహణకు నిర్ణయాలు తీసుకుంటున్నా, వివిధ కారణాలతో వాయిదాలు పడుతుండటంతో జల వివాదాలపై అనిశ్చితి కొనసాగుతోంది.

ఆరుసార్లు వాయిదా పడిన కేఆర్ఎంబీ భేటీ

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 21వ సమావేశం నిర్వహణలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. తొలుత మే నెలలో నిర్వహించాలని నిర్ణయించిన ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కారణంగా వాయిదా పడింది. అనంతరం ఆగస్టు, అక్టోబర్ నెలల్లో నిర్వహించాల్సిన భేటీలు కూడా జరగలేదు. అక్టోబర్ 26న సమావేశం జరగాల్సి ఉండగా, తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణ అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రితో రాష్ట్ర ప్రభుత్వ సమావేశం ఉన్నందున వాయిదా పడింది. మరుసటి రోజు నిర్వహించాల్సిన భేటీ కూడా జరగలేదు. ఆ తర్వాత నవంబర్ 5న జరగాల్సిన సమావేశం సైతం వాయిదా పడింది. మురసు తుపాను ప్రభావంతో అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నందున సమావేశాన్ని వాయిదా వేయాలని ఏపీ కోరగా, బోర్డు అంగీకరించింది. ఇలా కేఆర్ఎంబీ 21వ సమావేశం ఆరుసార్లు వాయిదా పడినట్లు సమాచారం.

పూర్తిస్థాయి భేటీకి 22 నెలల విరామం

కృష్ణా బోర్డు పూర్తిస్థాయి సమావేశం చివరిసారిగా 2025 జనవరి 21న జరిగింది. అదే ఏడాది జూన్ 27న ఉద్యోగుల వేతనాల రికవరీకి సంబంధించి హైకోర్టు తీర్పుపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం మాత్రమే నిర్వహించారు. అయితే అది పూర్తిస్థాయి సమావేశం కాదు. దీంతో కీలక జల సమస్యలపై సమగ్రంగా చర్చించేందుకు బోర్డు భేటీ జరగక చాలాకాలం గడిచింది.

20 నెలలుగా జీఆర్ఎంబీ సమావేశం లేదు

కృష్ణా బోర్డు తరహాలోనే గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు కూడా వాయిదాల బాట పట్టాయి. జీఆర్ఎంబీ 18వ సమావేశాన్ని తొలుత ఆగస్టు 18న నిర్వహించాలని నిర్ణయించారు. అయితే తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం, అజెండా అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు తలెత్తడంతో సమావేశం వాయిదా పడింది. ఆ తర్వాత అక్టోబర్ 30న నిర్వహించాల్సిన భేటీ కూడా మరోసారి వాయిదా పడింది.

జీఆర్ఎంబీ సమావేశం చివరిసారిగా 2025 ఏప్రిల్ 7న జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు మరో సమావేశం నిర్వహించలేదు. గోదావరి బోర్డు పరిధిలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను చర్చించాలన్న ఏపీ ప్రతిపాదనలపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో సమావేశం నిర్వహణలో జాప్యం కొనసాగుతోంది.

ప్రాజెక్టులపై రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు

ఇప్పటికే కేంద్ర జల సంఘం, సాంకేతిక సలహా మండలి అనుమతులు పొందిన ప్రాజెక్టులను తిరిగి చర్చించడం సమంజసం కాదన్నది తెలంగాణ వాదన. మరోవైపు, గోదావరి బోర్డు పరిధిలోని ప్రాజెక్టుల అంశాలను అజెండాలో చేర్చాలని ఏపీ కోరుతోంది. ఈ అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు ముందుకు సాగడం లేదు. కృష్ణా బోర్డు పరిధిలోనూ నీటి పంపిణీ, ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగం, టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు వంటి అంశాలపై విభేదాలు కొనసాగుతున్నాయి. తెలంగాణకు సంబంధించిన అభ్యంతరాలు, డిమాండ్లను బోర్డు సమావేశాల్లో చర్చించి పరిష్కరించాల్సి ఉంది. అయితే సమావేశాల నిర్వహణలో జాప్యం కారణంగా కీలక అంశాలపై చర్చలు, నిర్ణయాలు వాయిదా పడుతున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారం కోసం బోర్డుల భేటీలు ఎప్పుడు జరుగుతాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

తెలంగాణలో చివరి దశకు ఎస్ఐఆర్!



-మొదటిపేజీ తరువాయి

తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

25 వేల నోటీసులపైనే విచారణ

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ దాదాపు చివరి దశకు చేరింది. ఇప్పటివరకు 2,61,74,795 మంది ఓటర్ల పేర్లకు ఆమోదం లభించింది. గత షెడ్యూల్ ప్రకారం నవంబర్ 9న తుది జాబితా ప్రకటించాల్సి ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం గడువును ఈ నెల 30 వరకు పొడిగించింది. ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించిన ఎన్యుమరేషన్ ప్రక్రియలో 2,64,73,616 మంది మాత్రమే స్పందించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారి పేర్లను పరిశీలన అనంతరం తొలగించి, ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది.

45 లక్షల మందికి పైగా చిరునామా మార్పు

ఎన్యుమరేషన్ దశలోనే రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే పరిస్థితి ఏర్పడింది. వీరిలో 9,22,229 మంది మరణించినట్లు గుర్తించారు. మరో 45,18,963 మంది నివాసాలు మారినట్లు, 11,25,546 మంది అందుబాటులో లేనట్లు, 6,70,203 మంది ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నట్లు సీఈవో కార్యాలయం వెల్లడించింది. వీరితో పాటు 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కానివారు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నవారిని గుర్తించి మొత్తం 92,88,181 మందికి నోటీసులు జారీ చేశారు. వీరిలో 32,36,659 మంది ఓటర్ల పేర్లు 2002 నాటి జాబితాలో లేవని, మరో 60,50,918 మందిని అనామలీస్ కేటగిరీలో చేర్చినట్లు అధికారులు తెలిపారు.

నోటీసులకు స్పందించి ఓటు హక్కు కాపాడుకున్న 91 లక్షల మంది

నోటీసులు అందుకున్న వారితో పాటు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 91.10 లక్షల మంది అవసరమైన పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకున్నట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోనే సుమారు 40 లక్షల మంది ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకున్నట్లు సమాచారం.

నోటీసుల జాబితాలో ఉన్నవారిలో సుమారు 54 వేల మందిని అనర్హులుగా గుర్తించి పేర్లు తొలగించాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే ఓటు నమోదు చేసుకున్నవారేనని పేర్కొన్నారు. మరోవైపు, నోటీసుల జాబితాలో లేని 1,70,65,846 మంది ఓటర్లు సురక్షిత జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అభ్యంతరాల సమయంలో మరో 4,88,417 మంది ఓటు నమోదు కోసం ఫారం-6 సమర్పించారు. దీంతో నోటీసులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది.

తుది జాబితా తర్వాతా దరఖాస్తుకు అవకాశం

ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య సుమారు 2.70 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లు ఇప్పటికీ దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈ నెల 26 వరకు నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల పరిశీలనకు గడువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నవంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. తుది జాబితా వెలువడిన తర్వాత కూడా అర్హులైన వారు తమ పేరు లేకపోతే సంబంధిత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం



తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీ), ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన చికిత్సను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

కేసీఆర్ తప్పులకు ప్రజలపై అప్పుల భారం..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి సుమారు రూ.20 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దలేకపోయారని సీఎం విమర్శించారు. 2024 జనవరి 1 నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను పదో తేదీలోపు విడుదల చేస్తున్నామని, ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతి నెలా 20వ తేదీలోపు బిల్లులు చెల్లిస్తున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక తప్పిదాల కారణంగా ప్రతి ఏడాది భారీగా నిధులు రుణాల చెల్లింపులకే కేటాయించాల్సి వస్తోందన్నారు. తాము వ్యక్తిగత ఇబ్బందులు ఎదుర్కొన్నా రాష్ట్ర ఆర్థిక బాధ్యతలను విస్మరించడం లేదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు.

పాలమూరు ప్రజలను కేసీఆర్ మోసం చేశారు

పాలమూరు జిల్లా నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ ఈ ప్రాంత రుణం తీర్చుకుంటారని ప్రజలు ఆశించారని రేవంత్‌రెడ్డి అన్నారు. పాలమూరు నుంచే పోటీ చేసి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని, అయితే కేసీఆర్ ఈ ప్రాంత ప్రజల ఆశలను వమ్ము చేసి గజ్వేల్‌కు వెళ్లారని విమర్శించారు. పాలమూరు ప్రజల గుండెలపై తన్ని కృష్ణా నదిలో కలిపేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు ప్రాంతంలో వలసలు ఆగలేదని, కొడంగల్ ప్రాంత ప్రజలకు సాగునీరు, వ్యవసాయ పరంగా ఆశించిన ప్రయోజనాలు అందలేదని అన్నారు. గతంలో కందుల పంటకే పరిమితమైన రైతులు ఇతర పంటలు పండించే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుకు ప్రాధాన్యం

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకుంటామని కొందరు చెబుతున్నారని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడుతుంటే ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించారని, ఆ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని తెలిపారు.

కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి రావడానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందోనని ఎద్దేవా చేశారు. గడ్డం పెంచినా, పది జన్మలు ఎత్తినా రేవంత్‌రెడ్డి కాలేరని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి కావాలంటే గుండె ధైర్యం, నమ్మినవారి కోసం నిలబడే త్యాగగుణం ఉండాలని అన్నారు.

రూ.9,050 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి, లగచర్ల బహిరంగ సభ వేదికగా మొత్తం రూ.9,050 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, నాచారం గ్రామం నుంచి కొత్వాల్‌గూడ వరకు రేడియల్ రోడ్-2 తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడంగల్ ప్రాంతంలో పరిశ్రమలు, రహదారులు, సాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, పాలమూరు ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

చారిత్రక బావులకు కొత్త ఊపిరి..

తెలంగాణలో మొదలైన 'మీ బావి' ఉద్యమం

రాష్ట్రంలో తీవ్రమవుతున్న నీటి సంక్షోభం, వేగంగా అడుగంటుతున్న భూగర్భ జలాల సమస్యను అధిగమించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన వారసత్వ పరిరక్షణ సంస్థ "అకర్మా" నడుం బిగించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వందలాది చారిత్రక బావులను పరిరక్షించి, పునరుద్ధరించే లక్ష్యంతో "మీ బావి" పేరుతో ఓ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. నిర్లక్ష్యానికి గురైన ఈ వారసత్వ కట్టడాలకు చట్టపరమైన రక్షణ కల్పించి, వాటిని క్రియాశీల జల వనరులుగా, భూగర్భ జల రీఛార్జ్ వ్యవస్థలుగా మార్చడమే ఈ ఉద్యమం ప్రధాన ఉద్దేశం. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా "సూపర్ ఎల్ నినో" ప్రభావంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందని అకర్మా సంస్థ విశ్లేషిస్తోంది. ఈ నేపథ్యంలో, సాంప్రదాయ నీటి నిల్వ పద్ధతులైన బావులను పునరుజ్జీవింపజేయడం ద్వారా సుస్థిర పరిష్కారం కనుగొనవచ్చని సంస్థ భావిస్తోంది. కేవలం బావులను బాగుచేయడమే కాకుండా, ప్రభుత్వ విధానాల్లో మార్పులు తీసుకురావడం, ప్రజలు, ఇతర భాగస్వాములను ఇందులో కలుపుకొనిపోవడం ద్వారా శాశ్వత ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే తాము పరిరక్షించిన కొన్ని బావుల ద్వారా ఏటా 500 లక్షల లీటర్లకు పైగా నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలమట్టం పెరగడానికి దోహదపడుతోందని అకర్మా సంస్థ ప్రతినిధులు తెలిపారు. నీటిని కేవలం వినియోగ వస్తువుగా కాకుండా, అందరి ఉమ్మడి వారసత్వ సంపదగా చూడాలని, దాని సంరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఈ ఉద్యమం పిలుపునిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 13న సాయంత్రం 4:30 గంటలకు బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో బావుల పరిరక్షణపై ఓ ప్రత్యేక చర్చాగోష్ఠి ఏర్పాటు చేశారు. దీంతో పాటు, కేబీఆర్ పార్కుతో పాటు ఇతర ప్రజా ప్రదేశాలలో చారిత్రక బావుల ఛాయాచిత్ర ప్రదర్శనను కూడా నిర్వహించనున్నారు. తద్వారా సాంప్రదాయ నీటి నిల్వ సాంకేతికత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించనున్నారు.

కొడంగల్‌లో కుటుంబసభ్యుల నడుమ రేవంత్ పుట్టినరోజు వేడుక..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను వికారాబాద్ జిల్లాలోని తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన నివాసంలో అర్ధాంగి గీత, కుమార్తె నైమిషారెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డి, మనవడి సమక్షంలో సీఎం కేక్ కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఒకవైపు దీపావళి పర్వదినం, మరోవైపు పుట్టినరోజు కావడంతో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో పర్యటించారు. అక్కడ గోరిపల్లి సుమిత్ర, శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం వారి ఇంట్లోనే ప్రజాప్రతినిధులతో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనాన్ని స్వీకరించారు. భోజనం అనంతరం సీఎం చుట్టూ చేరిన స్థానిక చిన్నారులతో కలిసి ఆయన దీపావళి టపాసులు కాల్చారు. చిన్నారులందరికీ స్వయంగా పెన్నులను బహూకరించి వారిని ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రికి పుట్టినరోజు సందర్భంగా కొడంగల్ నివాసంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు రేవంత్ రెడ్డికి సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ స్పందిస్తూ, "నా మిత్రుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు సేవ చేయడంలో నిరంతరం విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

కేరళ ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ కూడా స్పందిస్తూ, "నా ప్రియ మిత్రుడు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. తన దార్శనికత, నాయకత్వంతో తెలంగాణ రూపురేఖలను మార్చడంలో ఆయన చేస్తున్న కృషి నిరంతరం కొనసాగాలి.

నీట్ కోచింగ్ సీటును వేరే విద్యార్థినికి ఎలా కేటాయిస్తారు?
బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలి: బీఎస్పీ అధ్యక్షులు
అనుముల తుకారం సబ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు



నవంబర్ (09) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.

నారాయణఖేడ్: నాగలిగిద్ద మండలంలో కరస్ గుత్తి గురుకులంలో నీట్ (చీజుజు) మొదటి సంవత్సరం కోచింగ్‌కు అర్హత సాధించి సీటు పొందిన రాథోడ్ సుజాత అనే విద్యార్థినికి తీవ్ర అన్యాయం జరిగిందని బీఎస్పీ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారం ఆరోపించారు.విద్యార్థిని రాథోడ్ సుజాతకు కేటాయించిన నీట్ కోచింగ్ సీటును ఆమె అనుమతి లేకుండానే వేరొక విద్యార్థినికి కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక పేద విద్యార్థిని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం బాధాకరమన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన గురుకులాలే ఇలా అన్యాయానికి వేదిక కావడం సరికాదన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులకు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

ఈ ఘటనపై గౌరవ సబ్ కలెక్టర్ గారు తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినికి కేటాయించిన సీటును తిరిగి ఇప్పించి, ఆమె నీట్ కోచింగ్ కొనసాగేలా న్యాయం చేయాలని కోరారు.

ఒక విద్యార్థిని భవిష్యత్తుతో అధికారులు ఆటలాడకూడదు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు. అర్హత ఉన్న విద్యార్థికి దక్కాల్సిన అవకాశాన్ని ఎవరూ దూరం చేయకూడదు. బాధిత విద్యార్థినికి న్యాయం జరిగే వరకు బీఎస్పీ పక్షాన పోరాడుతాం అన్నారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షులు తుకారం శ్రీనివాస్ పర్లాల్ తదితరులు పాల్గొన్నారు

పేదింటి ఆడపడుచులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం...

కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని కురువపల్లి గ్రామానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను 1లక్ష 116 రూపాయలు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ సర్పంచులు వాసు గోపాల్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు కురుమన్న, నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో రైతు సదస్సు.. ఎల్‌ఎనోపై అవగాహన

VB-G RAM G పనులు, ఉపాధి హామీ పథకంపై రైతులకు వివరించిన మండల ప్రత్యేక అధికారి సీరాజుద్దీన్ అహ్మద్



సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:

కొత్తపల్లి గ్రామ పంచాయతీలో రైతు సదస్సు నిర్వహించి ఎల్‌ఎనో ప్రభావాలు, కరువు పరిస్థితులను ఎదుర్కొనే చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ వర్షపాతం నేపథ్యంలో తక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎండీ సీరాజుద్దీన్ అహ్మద్ సూచించారు.అలాగే ఎదీ–+ =ూవీ + పథకం కింద నీటి సంరక్షణ, చెక్‌డ్యామ్‌లు, ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, గ్రామీణ రహదారులు, మొక్కల పెంపకం తదితర పనులు చేపట్టవచ్చని వివరించారు. గ్రామానికి అవసరమైన పనులను గ్రామసభలో తీర్మానించి పంచాయతీ ద్వారా ప్రతిపాదించాలని సూచించారు. ఉపాధి హామీ జాబ్ కార్డులు, పని కల్పనపై కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

శ్రీ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

పూర్ణకుంభంతో వేదపండితులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు .



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఈరోజు గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్వామివారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు.

దేవాలయంలో ఎమ్మెల్యే గారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .

బ్రహ్మోత్సవాలు సందర్భంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన అదేవిధంగా లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ని ఆలయ ఈఓ ఉసర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.....

గద్వాల నియోజకవర్గం ప్రజలందరికి దీపావళి ఉపాగుంట జాతర శుభాకాంక్షలు ...శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (పాగుంట జాతర) ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలి.

జాతరకు వచ్చే వివిధ ప్రాంతాల లోని భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి లాంటి అవాంఛిత సంఘటన జరగకుండా బ్రహ్మోత్సవాలు జాతరను విజయవంతంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పూర్తి చేయాలని కోరారు. ఎలోనావ ప్రభావంతో త్రీవంగా ఇబ్బంది పడడం జరుగుతుంది. స్వామి వారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి రైతులకు మంచి గిట్టుబాటు ధర రావాలి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగింది. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు, ఈవో, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ - హోమగుండంకు మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం

జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజి గౌడ్



గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో మణికంఠుని దివ్య ఆశీస్సులతో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్న సకల దీక్ష స్వాములు గురు స్వాములు మరియు భక్తులందరికీ హృదయపూర్వక ఆహ్వానం 13-11- 2023 శుక్రవారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు గుండు వీరబాబు గౌడ్ గురుస్వామి 18వ పాడి నారికేళ్ల సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు హోమగుండ మహోత్సవం జరుగును ఈ పడిపూజ కార్యక్రమం వివరాలు

ఉదయం 4:00కు కాలుశం పూజ

ఉదయం 8 గంటలకు నగర సంకీర్తన

ఉదయం 10 గంటలకు పంబారట్టు

ఉదయం 11 గంటల స్వామివారి అభిషేకాలు మధ్యాహ్నం3 గంటలకు అగ్నిగుండంకు భూమి పూజ

సాయంత్రం 6 గంటలకు పడిపూజ కార్యక్రమం ప్రారంభం రాత్రి 7 గంటల 40 నిమిషాలకు సంకల దీక్ష స్వాములకు అగ్ని గుండ ప్రవేశం

రాత్రి 8 గంటలకు నారికేళ్ల పూజ రాత్రి

10 గంటలకు శయనహరతి రాత్రి 10:45 కు స్వాములకు అల్పాహారం

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ నా శాసన సభ్యురాలు పద్మావతి గారు ఇంకా ప్రముఖులు పాల్గొనంటరు

ఈ కార్యక్రమానికి పూజ స్వామి పల్లా శ్రీను స్వామి కొండాపురం భజన చిల్లం చర్ల భాస్కర్ స్వామి పోలేను గూడెం లైటింగ్ ఆర్మెస్టా అన్నం కొండారెడ్డి సింగారం ఈ కార్యక్రమం వివిధ వేషాధారణలతో అంగరంగ వైభవంగా జరుగును ఈ కార్యక్రమానికి సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ స్వామి సూర్యాపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పీఠం గురుస్వామి గుండు అంజయ్య స్వామి 18 వ పడి గుండు వీరబాబు స్వామి గుండు వెంకన్న స్వామి గుండు శ్రీనివాస్ స్వామి గుండు హనుమంతు మేకపోతుల రాంబాబు కుక్కడపు వినయ్ గుండు సైదులు గుండు నవీన్ శ్రీధరు సాయి అప్పారావు వీరబాబు అంజయ్య నరేష్ రామకృష్ణ తదితర అయ్యప్ప స్వాములు ఈ పవిత్ర ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారుఈ పవిత్ర కార్యక్రమములో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాం

వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ అండతో మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేయడం దుర్మార్గం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలను తగ్గించలేని ప్రభుత్వం రైతులు ధాన్యం అమ్మేటప్పుడేరైస్ మిల్లుల ముందు బియ్యం రేట్ల పట్టికలను పెట్టాలని గుర్తుకు రావటం బాధాకరం.

ప్రథమంలో వరి ధాన్యం క్వింటాలకు 4600 వందల రూపాయలకు ఎగబడి కొనుగోలు చేసిన మిల్లర్లు నేడు అదే ధాన్యాన్ని కేవలం 3000 మూడు వేల రూపాయలకు కొనుగోలు చేయడంలో వున్న మతలబు ఏమిటి?

రైతుల కష్టాన్ని ప్రభుత్వం తో కలిసి మిల్లర్లు నిలువు దోపిడీ చేయడం వాస్తవం కాదాపోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.ఈ వాన కాలంలో వరి పంట పండించటానికి రైతులు పడ్డ కష్టాలు వర్ణనాతీతమని, రైతుబడ్డ కష్టానికి ఫలితంగా ధాన్యం రేటు పెరగటంతో ఆనందంతో ఉన్న రైతులను, ప్రభుత్వం అండతో మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేయటం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.

ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వరి కోతల మొదటి రోజుల్లో కింటాలు 4600 రూపాయలకు ఎగబడి కొనుగోలు చేసిన మిల్లర్లు నేడు అదే ధాన్యాన్ని 3000 రూపాయలకు కొనుగోలు చేయడం బాధాకరమని ఆయన అన్నారు. మిల్లర్లను దాన్యం ధరను ఎంత ఎందుకు తగ్గించారు అని రైతులు అడిగితే ప్రభుత్వం మిల్లుల ముందు పెట్టిన బియ్యం రేట్ల పట్టికలను చూపుతున్నారని,ప్రభుత్వానికి రైతులు ధాన్యం అమ్ముకునేటప్పుడే మిల్లుల ముందు బియ్యం రేట్ల పట్టికలను పెట్టాలని గుర్తుకు రావడం ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు. దానిని సాకుగా చూపి రైతులను మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నా, ప్రభుత్వంలో ఏ విధమైన చలనం రాకపోవడం తో ప్రభుత్వానికి ఇందులో భాగం ఉంటేనే, మిల్లర్లు మొత్తం సిండికేట్ అయి రైతులను దోపిడీ చేస్తున్నారని, ఈ విషయం ప్రతి ఒక్కరికి అర్థం అవుతున్నదని ఆయన అన్నారు.

బహిరంగ మార్కెట్లో కేజీ ?100 వంద రూపాయలు చొప్పున బియ్యం అమ్ముతుంటే చర్యలు తీసుకోలేని ప్రభుత్వం మిల్లుల ముందు బియ్యం రేట్ల పట్టికలు పెట్టడానికి మాత్రం ముందు వరుసలో ఉండటం బాధాకరమైన విషయం అని అన్నారు . బియ్యం ధరలను ప్రభుత్వ రేట్ల పట్టికల ప్రకారం వినియోగదారులకు ముందు రోజులలో కూడా అమ్మించే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉన్నదాని ఆయన ప్రశ్నించారు.రైతులు ఓడ్లు మిలర్లకు అమ్ముకోగానే,,

వడ్ల ధరలతో పాటు బియ్యం ధరలు కూడా అమాంతంగా పెరుగుతాయని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న తంతు ఇదేనని, ప్రభుత్వం ఏనాడైనా బియ్యం ధరలను ఎక్కువ అమ్మిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆయన అన్నారు ఎల్ నివో ప్రభావంతో ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో, భూగర్భ జలాలు అడుగంటిపోయి,కరెంటు సరిగా రాక రెయంబవులు కష్టపడి పంట పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోకుంటే ముందు రోజులలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ
ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు,

హక్కు మన అందరి బాధ్యత,

ఎంపీడీవో చిన్నారెడ్డి,



(సీ కే న్యూస్) చేగుంట:చేగుంట ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెదక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, కొమ్ము సురేందర్,ఆధ్వర్యంలో చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము సురేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము సురేందర్, మహిళా వింగ్ అధ్యక్షులు కొమ్ము మమత, జనరల్ సెక్రటరీ లింగం, వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర బిక్షపతి గౌడ్, జిల్లా సెక్రటరీ చిక్కుడు మహేష్,నాలపల్లి సతీష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అందజేసిన బలరాం జాదవ్



సికె.న్యూస్. నేరడిగొండ నేరడిగొండ: మండల కేంద్రంలోని గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతకు పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వారు ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన విద్యా వనరులు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో యువత అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.యువతకు అవసరమైన విద్యా వనరులు అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే తన లక్ష్యమని బలరాం జాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ గారు, జ్యోతిరామ్ గారు, గ్రంథపాలకులు శ్రీకాంత్ గారు, స్వామి గారు, జగన్ గారు, పలువురు యువకులు పాల్గొన్నారు.

వాజేడులో ఆర్వోఆర్ సర్వేపై ఆదివాసీల ఆగ్రహం - ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల కబ్జాలను తొలగించాలని డిమాండ్

గిరిజనేతరుల పేర్లను అనుభవదారు కాలమ్ నుండి తొలగించి, ప్రభుత్వం అని నమోదు చేయాలి - ప్రజావాణిలో వినతిపత్రం అందించిన ఆదివాసీ నవనిర్మాణ సేన



సీకే న్యూస్, వాజేడు మండల ప్రతినిధి, షేక్ రహీమ్ :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వేలో ఏజెన్సీ చట్టాలను పక్కన పెట్టి, గిరిజనేతరుల కబ్జాలకు చట్టబద్ధత కల్పిస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు ఆరోపించారు. వాజేడు మండలంలో జరుగుతున్న రెవెన్యూ రీ-సర్వే లోపభూయిష్టంగా ఉందని సోమవారం జరిగిన ప్రజావాణి గ్రీవెన్స్ డేలో అధికారులకు వినతిపత్రం అందించారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భూ రికార్డులను ప్రక్షాళన చేసి, ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన హద్దులు నిర్ణయించి, డిజిటల్ రికార్డులు రూపొందించేందుకు రీ-సర్వే చేపట్టింది. అయితే షెడ్యూల్ ఏరియా అయిన వాజేడు మండలంలో ఈ సర్వే గిరిజనులకు నష్టం కలిగించే విధంగా సాగుతోందని ఆదివాసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ భూ చట్టాలైన 1917, 1/59, 1/70 చట్టాలను పూర్తిగా ఉల్లంఘించే విధంగా ఈ సర్వే జరుగుతోందన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని ఆ చట్టాలు స్పష్టంగా చెబుతున్నాయన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో గిరిజనేతరుల కబ్జాలో అక్రమంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఆ భూముల్లో గిరిజనేతరులు అనుభవదారులుగా ఉన్నట్లుగా రికార్డుల్లో పొందుపరుస్తున్నారని ఆరోపించారు. పట్టాలు వారికి ఇవ్వకపోవచ్చు కానీ, వారు సాగులో ఉన్నట్లుగా రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో వారికే ఆ భూమిపై హక్కు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇది 1917, 1/59, 1/70 భూ చట్టాలను మాత్రమే కాదు, కోనేరు రంగారావు సిఫారసులను సైతం నేరుగా ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు.కోనేరు రంగారావు కమిషన్ సిఫారసుల ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉన్న ప్రతి గుంట భూమి గిరిజనులదేనని, గిరిజనేతరులు ఆక్రమించిన భూములన్నింటినీ గిరిజనులకు అప్పగించాలని స్పష్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే సమతా వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో గౌరవ సుప్రీంకోర్టు సైతం గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు.
అందుకే తమ ప్రధాన డిమాండ్లు ఇవేనని వినతిపత్రంలో పేర్కొన్నారు.
1. రీ-సర్వే ద్వారా గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రతి గుంట ప్రభుత్వ భూమిని గుర్తించాలి.
2. అనుభవదారు కాలమ్ నుండి గిరిజనేతరుల పేర్లను పూర్తిగా తొలగించి, ఆ కాలమ్‌లో ప్రభుత్వం అని నమోదు చేయాలి.
3. అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గిరిజనేతరులపై క్రిమినల్ కేసులతో పాటు ఎల్‌టీఆర్ (ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్) కేసులు నమోదు చేయాలి.
4. గుర్తించిన ప్రభుత్వ భూములను భూమిలేని గిరిజనులకు పంపిణీ చేయాలి.
ఈ డిమాండ్లను నెరవేర్చడం ద్వారానే షెడ్యూల్ ప్రాంత చట్టాలను గౌరవించినట్లు అవుతుందన్నారు. లేనియెడల ఆదివాసీ నవనిర్మాణ సేన తరపున ప్రభుత్వంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్, ఏఎన్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్, నాయకులు తల్లడి నానిబాబు, ప్రకాశ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి దంతే సేరియాడి పండుగ

దంత సేరి భవాని ముజువారి రవి నాయక్ మాజీ ఎంపిటిసి వెంకట్రాశీ నాయక్



గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు : మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో తాతల కాలం నుండి సాంప్రదాయ బద్ధంగా వస్తున్న దీపావళి దంచేసేరి వాడి పండుగ అంగరంగ వైభవంగా గ్రామంలో ఉన్న గుగులోతు వంశస్థులు నిర్వహించడం జరిగింది గ్రామంలో భక్తిశ్రద్ధలతో ముందుగా అమ్మవారి నంగారా మోగించి తదనంతరం అమ్మవారి పాటలు నృత్యాలతో పూజా కార్యక్రమాలు చేసి గుగులోతు వంశస్థులు కులదైవమైన దంతేసరిగాడిని యాటబలి కోడి బలి చేసి గ్రామంలో పాడిపంటలు చల్లగా పండాలని పశు సంపద మెరుగ్గా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు గ్రామం పై ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమంలో భవాని పూజారి రవి నాయక్ కేక గుగులోతు సందీప్ నాయక్ రామన్ నాయక్ నరసింహ సింగర్ ఈశ్వర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టును ఖండిస్తూ దూదిమెట్ల బాలరాజుకు గొర్రెల పెంపకందార్ల సంఘం నేతల పరామర్శ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు9.
మూడు రోజుల నిర్బంధంపై సంఘం నాయకుల ఆగ్రహం
గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మాజీ గొర్రెల పెంపకందారుల సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజును అక్రమంగా అరెస్టు చేసి మూడు రోజుల పాటు నిర్బంధించడాన్ని గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా సోమవారం దూదిమెట్ల బాలరాజును గొర్రెల పెంపకందారుల సంఘం నల్లగొండ జిల్లా డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ, జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, డి. రాజు, లింగం కోటేశ్వరరావు, డేవిడ్ తదితరులు పరామర్శించారు.

రామకృష్ణాపురంలో ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక....





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధి.లో రామకృష్ణాపురం పాత కాలనీలో గుంటి అరవింద్ అధ్యక్షతన, కొత్త కాలనీలో గద్దల మహేష్ అధ్యక్షతన జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర, చిర్రా ఉపేందర్ లు మాట్లాడుతూ భవిష్యత్తు రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల సమస్యలకు గుండెకాయ గా ఎమ్మెస్ ఎఫ్ పోరాడాలని పీడిత కులాల గొంతుకగా ఎమ్మెస్ ఎఫ్ మారాలని అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలబడాలని అవసరమైతే కృష్ణ మాదిగ లా ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు.
ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీలో భాగంగా అధ్యక్షుడిగా పగిడిపల్లి అభిని అలాగే కమిటీ సభ్యులుగా గుడిపాటి యశ్వంత్ గుర్రం రక్షిత బొప్పి భార్గవి గుంటి త్రివేన్ పగిడిపల్లి మాధవి గుంటి శ్రీనివాస్ భరత్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారపోగు నాగేంద్రబాబు కుక్కల దిలీప్ గ్రామ పెద్దలు పగిడిపల్లి వసంతరావు రాయలమీర స్వామి బుర్ర జయరాజు పగిడిపల్లి పెద్ద బాలస్వామి సోదరుల నాగేంద్రం గుర్రం లాలు గుంటి హుస్సేన్ మరియు యూత్ సభ్యులు గుడిపాటి గోపి పగిడిపల్లి సాయి తేజ ఏంపంగి బాలకృష్ణ పగిడిపల్లి తేజ బుర్ర ప్రేమ్ కుమార్ గద్దల అశోక్ పగిడిపల్లి గోపి గుడిపాటి అరవింద్ పగిడిపల్లి నాగమణి పగిడిపల్లి వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మధిర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మధిర నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోట రాంబాబు ని మధిరలో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలను ఎమ్మార్పీఎస్ నాయకులు జొన్నలగడ్డ పుల్లారావు, గుండ్ల రాంబాబు తెలియజేయడం జరిగిందిలి.

రాజేంద్రనగర్ లో భారీ అగ్నిప్రమాదం

మైలార్దేవుపల్లి లోని ప్లాస్టిక్ గోడౌన్ లో, కాటేదాన్ లోని ప్లైవుడ్ కంపెనీలో చెలరేగిన మంటలు
భారీగా ఎగిసిపడ్డ మంటలు, దట్టమైన పొగతో పరుగులు తీసిన స్థానికులు
రెండు అగ్ని ప్రమాదాలలో 10 ఫైరింజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
లక్షల్లో ఆస్తి నష్టం, ఎవరికి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



రాజేంద్రనగర్, నవంబర్ 09 (సికే న్యూస్) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లిలోని ప్లాస్టిక్ స్క్రాప్ గోడౌన్‌లో, కాటేదాన్‌లోని ప్లైవుడ్ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.క్షణాల్లోనే మంటలు భారీగా ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. స్క్రాప్ గోడౌన్‌లో మంటలు చెలరేగిన కొద్దిసేపటికే పక్కనే ఉన్న ప్లైవుడ్ షాపులకు మంటలు వేగంగా వ్యాపించాయి. ప్లైవుడ్, కలప సామాగ్రి ఉండటంతో మంటలు మరింత ఉధృతంగా మారాయి. దీంతో వ్యాపారులు, స్థానికులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.
విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 10 ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు నాలుగు గంటలగా శ్రమించి మంటలను అదుపు చేశారు. మంటలు మరిన్ని షాపులకు వ్యాపించకుండా అడ్డుకున్నారు.
పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ రెండు అగ్ని ప్రమాదాలలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

ఇందిరమ్మ ఇంట్లో సంబరాలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన ఆడప కోటేశ్వరరావు గారి ఇందిరమ్మ గృహనివాసంలో దీపావళి సంబరాలు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నామవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ కిసాన్ సేల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున ఎస్.కె కాసిం
శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తలు కొడవ కంటి రాంబాబు బండి తిరపయ్య తూము భిక్షం పెద్దగండ్ల వెంకటనారాయణ పోట్ల నాగేశ్వరరావు మల్లెల వెంకటేశ్వర్లు



కొమ్మిని నాగేశ్వరరావు పాషా కుడవ కంటి రాంబాబు ఇట్ట శ్రీను సూత్రపు రాంబాబు మేకనబోయిన బాబు ఆడఫశేషగిరి ఉసికెల సైదులు తిప్పట్ల జనార్ధన్ ఆడుప వెంకన్న నరసింహారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని ఆనందంగా గడపడం జరిగింది

చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నం. 246/2026 కేసులో నిందితుడిని అరెస్టు .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని పోలీసులు ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర మాధ్యమాల ద్వారా మైనర్ బాలికలు మరియు మహిళల పట్ల అసభ్యకరమైన, అభ్యంతరకరమైన పోస్టులు, వ్యాఖ్యలు చేయడం, ఫోటోలు లేదా వీడియోలను దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడితే అటువంటి వారిపై ఎస్సీ/ఎస్టీ మరియు ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
అలాగే, ఎవరైనా సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురైనట్లయితే భయపడకుండా ధైర్యంగా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని కోరడమైనది. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో రెండవ రోజు యతీంద్ర సప్తతి వేడుకలు

- **దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రపంచంలోనే మొట్టమొదటి న్యాయ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్న చిన్న జీయర్ స్వామి**
- **తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి**



రాజేంద్రనగర్, నవంబర్ 09 (సికే న్యూస్) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో యతీంద్ర సప్తతి వేడుకలలో రెండో రోజు భారతదేశం నుంచి, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ జీయర్ సంస్థలు తమ సేవలను శ్రీస్వామి వారికి వివరించారు.
తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడారు
దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక న్యాయ కళాశాల దరఖాస్తును ఆమోదించిందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి సోమవారం ముచ్చింతల్లో శ్రీచిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాలు 'యతీంద్ర సప్తతి'లో భాగంగా జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు.ప్రపంచంలోనే ఇలాంటి కళాశాల ఇదే మొదటిదని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది కార్యకలాపాలు ప్రారంభించడం ప్రారంభించండి అన్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు స్క్రైబ్ సహాయం లేకుండా పరీక్షలు రాసేందుకు అనుమతించబడతారు, ప్రపంచంలోనే మొట్టమొదటి విద్యా సంస్థలుగా నేత్ర విద్యాలయ, డిగ్రీ కళాశాలలు ఇప్పటికే గుర్తింపు పొందాయని ఆయన పేర్కొన్నారు.

శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడారు
భారతదేశంలో, విదేశాల్లో భగవద్రామానుజుల సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నందుకు అన్ని సంస్థలను స్వామి వారు అభినందించారు. తనకు లభిస్తున్న గుర్తింపునకు స్వచ్ఛంద సేవకులు, దాతల కృషి, అంకితభావమే కారణమని అన్నారు. తనను ఆచార్యులైన పెద్ద జీయర్ స్వామి ఒక సాధనంగా అభివర్ణిస్తూ, వేలాది మంది భక్తుల కృషితో అది ముందుకు సాగుతోందని చెప్పారు.

కుచ్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల వద్ద దీపావళి సంబరాలు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆడే గజేందర్

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం -- ఆడే గజేందర్



సికె.న్యూస్.బోథ్:బోథ్ మండలంలోని కుచ్లాపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాలనీ వాసులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న గొప్ప కార్యక్రమమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఎంపీడీవో రమేష్, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, సర్పంచ్ మైలి నారాయణ, ఉప సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, వార్డు సభ్యులు బత్తిని అశోక్, ననిగంటి లక్ష్మారెడ్డి, అనుపట్ల సంజీవ్ కుమార్, మురళి గౌడ్, సద్దాం, మౌలానా, షామోషోద్దీన్, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు

జీవో 25ను రద్దు చేసి.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ డిమాండ్



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ నవంబర్ 09 2026: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అడ్డంకిగా ఉన్న జీవో నంబర్ 25ను ప్రభుత్వం వెంటనే సవరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. సోమవారం ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ 13వ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.జీవో 25 అమలుతో ప్రాథమిక పాఠశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ జీవోను సవరించకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం సాధ్యం కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుతో పాటు బోధనకు అనుకూలమైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. పాఠశాలలకు మంజూరయ్యే నిధుల వినియోగంలో స్పార్ష్ విధానంలోని నిబంధనలు ప్రధానోపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారాయని పేర్కొన్నారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయడంతో పాటు పీఆర్సీ అమలు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, సీఆర్టీలు, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, డీఎస్సీ-2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం టీఎస్ యుటిఎఫ్ ఏన్కూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి. రామ్ చంద్, ప్రధాన కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, సీహెచ్. శంకర్రావు, కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికయ్యారు.ఈ మహాసభలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదవుల సంస్కృతి సాంప్రదాయాలకు సదర్ పండగ ప్రతిక

- బండి రవి యాదవ్
- శంషాబాద్ ఇంద్రారెడ్డి నగర్ లో సదర్ పండగ ఉత్సవం
- ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసి సదరు చాల్లో పాల్గొన్న బండి రవి యాదవ్



రాజేంద్రనగర్, నవంబర్ 09 (సికే న్యూస్) యాదవుల సంస్కృతి సాంప్రదాయాలకు సదర్ పండగ ప్రతిక అని బండి రవి యాదవ్ అన్నారు.
సదర్ పండగ ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో బండి రవి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసి దున్నపోతును అలంకరించి సదరు ఉత్సవాలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింగా నిలుస్తుంది అన్నారు. యాదవ సోదరులందరూ ఐక్యతతో, ఆత్మగౌరవంతో, సాంప్రదాయపద్ధంగా చేసుకునే ఏకైక పండగ సదర్ ఉత్సవ పండగ అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

నాగులవంచ గ్రామానికి దీపావళి కానుకగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా -- నాగులవంచలోహెచ్‌సి ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అంగీకారం!
- గ్రామ ప్రజల చిరకాల ఆరోగ్య అవసరానికి సానుకూల స్పందన
- అంబటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం విజ్ఞప్తికి తక్షణ స్పందన.





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ మరియు పరిసర ప్రాంత ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా ఒక శుభవార్త అందింది. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెచ్‌సి) ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు
భట్టి విక్రమార్క మల్లు అంగీకారం తెలపడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో, చిన్న చిన్న అనారోగ్య సమస్యలతో పాటు గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు తగ్గించడానికి స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
1ల. దీపావళి వేడుకల సందర్భంగా నాగులవంచకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి
దీపావళి పండుగ సందర్భంగా నాగులవంచలోని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నివాసానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు విచ్చేశారు
ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
2ల. నాగులవంచకు హెచ్‌సి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వైద్యపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు
నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం నాగులవంచ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.
గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా హెచ్‌సి ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.
3ల. తక్షణమే సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి
స్థానిక నాయకులు చేసిన విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సానుకూలంగా స్పందించారు.నాగులవంచ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెచ్‌సి) ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాన్ని గుర్తించి సానుకూల నిర్ణయం తీసుకోవడం ఈ సందర్భంలో ప్రాధాన్యత సంతరించుకుంది.
4ల. గ్రామీణ ప్రజలకు కలిగే ప్రయోజనాలు
నాగులవంచలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు జరిగితే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అనేక ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది.
ప్రాథమిక వైద్య సేవలు: జ్వరం, దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్య సమస్యలకు స్థానికంగా వైద్య సేవలు పొందవచ్చు.
గర్భిణులకు వైద్య సేవలు: గర్భిణుల ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వైద్య సలహాలు అందుబాటులోకి వస్తాయిలి.
శిశు ఆరోగ్య పరిరక్షణ: చిన్నపిల్లలకు టీకాలు, ఆరోగ్య పరీక్షలు వంటి సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది.
వృద్ధులకు వైద్య సహాయం: వృద్ధులు చిన్నపాటి ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది.
వ్యాధుల నివారణ: ప్రజలకు ఆరోగ్య అవగాహన, వ్యాధుల నివారణకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించవచ్చు.లి
అత్యవసర ప్రాథమిక చికిత్స: తక్షణ వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుంటుంది.
5ల. నాగులవంచ అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు
ఒక గ్రామ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాల నిర్మాణం మాత్రమే కాదు. ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస అవసరాలు అందుబాటులోకి రావడం కూడా నిజమైన అభివృద్ధికి నిదర్శనం.
ఈ నేపథ్యంలో నాగులవంచలో హెచ్‌సి ఏర్పాటుకు అంగీకారం లభించడం గ్రామీణ ఆరోగ్య పరిరక్షణ దిశగా ఒక సానుకూల పరిణామంగా చెప్పవచ్చు.
6ల. గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు
నాగులవంచ గ్రామంలో హెచ్‌సి ఏర్పాటుకు అంగీకారం తెలిపిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి గ్రామ ప్రజల తరఫున నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారులి.
అదేవిధంగా గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన అంబటి వెంకటేశ్వరరావు , కంభం వీరభద్రం ని పలువురు అభినందిస్తున్నారు.లి
7ల. ప్రజల ఆకాంక్ష -- త్వరితగతిన హెచ్‌సి ఏర్పాటు కావాలి.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అంగీకారం లభించడం తొలి సానుకూల అడుగు. ఇక సంబంధిత ప్రభుత్వ శాఖలు అవసరమైన పరిపాలనా అనుమతులు, సిబ్బంది నియామకాలు, భవన సదుపాయాలు, వైద్య పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించి ప్రజలకు వీలైనంత త్వరగా వైద్య సేవలు అందించాలని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.
ముగింపు
దీపావళి అంటే చీకటిని తొలగించి వెలుగులు నింపే పండుగ. అదే విధంగా నాగులవంచ గ్రామానికి హెచ్‌సి ఏర్పాటుపై వచ్చిన ఈ సానుకూల నిర్ణయం ప్రజల ఆరోగ్య భద్రతకు కొత్త ఆశలను కలిగిస్తోంది.ప్రజల అవసరాలను గుర్తించి స్పందించే నాయకత్వం గ్రామీణ అభివృద్ధికి ఎంతో అవసరం. నాగులవంచలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కార్యరూపం దాల్చి, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిద్దాం.
నాగులవంచ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలతో పాటు ఆరోగ్య భద్రత దిశగా ఒక మంచి శుభవార్త!

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సవంబరు 8.యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షులు జానకిరాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఎల్ నినో ప్రభావంపై గ్రామసభలు,

ఆదేశాలు జారీ చేసిన ఎంపీడీవో చిన్నారెడ్డి



సీ కే న్యూస్ చేగుంట చేగుంట మండలంలోని అన్ని గ్రామాలలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో బాగంగా గ్రామాల్లో ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి చేగుంట ఈ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో చిన్నారెడ్డి ఆదేశించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులు, తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీలో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించి, ప్రజల భాగస్వామ్యంతో అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మరియు మండల స్థాయి అధికారులు అందరూ గ్రామసభలో పాల్గొనాలని ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు.

కార్తీక మాస ఆధ్యాత్మిక శోభతో వెలుగులీనుతున్న నూకాంబిక ఆలయం.

అనకాపల్లి, (సికే న్యూస్) నవంబర్ 09:కార్తీక మాస ఆధ్యాత్మిక శోభతో వెలుగులీనుతున్న నూకాంబిక అమ్మవారి దేవస్థానం. దేవస్థానంలో సోమవారం ఆకాశ దీపం, అఖండ దీపాన్ని ప్రారంబించారు. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్ర మైనదిగా భావించే కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
కార్తీక మాస పవిత్రతకు ప్రతీకగా దేవస్థానంలో ఆకాశ దీపంతో పాటు అఖండ దీపాన్ని భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ఈ దీప ప్రజ్వలన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణం తో ఆనందోత్సాహలతో సందడి నెలకొంది.
కార్తీక మాసంలో దీపారాధనకు విశేష మైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఆకాశ దీపం సమస్త లోకాల శ్రేయస్సును, లోకక్షేమాన్ని ఆకాంక్షిస్తూ వెలిగించే పవిత్ర జ్యోతికి ప్రతీకగా నిలుస్తుంది. అఖండ దీపం నిరంతర దైవస్మరణకు, జ్ఞానజ్యోతికి, అజ్ఞానాంధకారాన్ని తొలగించే ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా భక్తులు భావిస్తారు.
ఈ పవిత్ర దీపాల వెలుగులో సకల జనులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలగాలని, లోకమంతా సుభిక్షంగా ఉండాలని నూకాంబిక అమ్మవారిని ప్రార్థించారు.



కార్తీక మాసమంతా భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని దీపారాధనలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని దేవస్థానం నుండి చైర్మన్ పీలా నాగ శ్రీను, దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు
సూరే సతీష్, దాడి రవికుమార్
పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,
కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షాలపై దేశద్రోహులు, విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా ఉన్నారంటూ చేసిన ఆరోపణలపై ప్రధాని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో తాను చేసిన సవాల్ ఇప్పటికీ అలాగే ఉందని, ఏ సమయంలోనైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు.

జవాన్లు మోదీ వ్యాఖ్యలను నమ్మలేదంటూ..

దీపావళి సందర్భంగా భద్రతా సిబ్బందిని ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై రాహుల్ గాంధీ స్పందించారు. ప్రసంగం వింటున్న జవాన్ల ముఖ కవళికలను చూస్తే ప్రధాని చెప్పిన మాటలను వారు నమ్మలేదని అర్థమవుతోందంటూ వ్యాఖ్యానించారు. తమను నక్సలైట్లుగా అభివర్ణించారని పేర్కొంటూ, ఎవరు దేశద్రోహులు? విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నదెవరు? అనే అంశాలపై చర్చకు రావాలని మోదీని కోరారు. చర్చ తర్వాత ప్రధాని ఒక్క జవాన్ ముందు కూడా నిలబడలేరంటూ విమర్శించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది ఎవరు? విదేశీ శక్తుల



ప్రభావంలో ఉన్నది ఎవరు? అనే అంశాలపై ప్రజలకు స్పష్టత రావాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు తాను ఎప్పుడైనా సిద్ధమేనని పునరుద్ఘాటించారు.

బస్తర్‌లో జవాన్లతో మోదీ దీపావళి

ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా సిబ్బందితో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశంలో సాయుధ నక్సలిజం తగ్గుముఖం పట్టినప్పటికీ, ముప్పు పూర్తిగా తొలగిపోలేదని పేర్కొన్నారు. 'దిమాగీ నక్సల్స్' పేరుతో కొన్ని సంస్థలు, రాజకీయ పార్టీల్లోకి చొరబడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి శక్తులను గుర్తించి ఎదుర్కోవాలని భద్రతా సిబ్బందికి పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వాలపై మోదీ విమర్శలు

నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే భద్రతా సిబ్బందికి గత ప్రభుత్వాలు తగిన స్వేచ్ఛ ఇవ్వలేదని ప్రధాని విమర్శించారు. నక్సలైట్లు దాడులకు పాల్పడినప్పుడు ధీటుగా స్పందించే అవకాశం భద్రతా దళాలకు ఉండేది కాదని అన్నారు. తమ ప్రభుత్వం మాత్రం అవసరమైన నిర్ణయాలు తీసుకునే పూర్తి స్వేచ్ఛను భద్రతా బలగాలకు కల్పించిందని పేర్కొన్నారు.

గతంలోనూ విదేశీ శక్తుల అంశంపై సవాల్

గతంలోనూ విదేశీ శక్తుల ప్రభావంపై ప్రధాని మోదీని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. భారత ఆర్థిక వ్యవస్థపై విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశాలపై మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమని అప్పట్లోనే సవాల్ విసిరారు. తాజాగా బస్తర్ పర్యటనలో ప్రధాని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మరోసారి అదే సవాల్‌ను రాహుల్ గాంధీ పునరుద్ఘాటించడంతో రాజకీయంగా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

డీలిమిటేషన్ బిల్లు కోసమే పార్లమెంట్ ప్రొరోగేషన్ ఆలస్యం

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, ఇప్పటివరకు అధికారికంగా ప్రొరోగ్ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలనే ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం ఈ జాప్యం చేస్తోందని ఆరోపించింది. లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సమయం కల్పించడమే దీని వెనుక ఉద్దేశమని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మోదీకి ఖర్గే నాలుగు లేఖలు!

డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గత ఆరు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీకి నాలుగు సార్లు లేఖలు రాశారని జైరాం రమేశ్ వెల్లడించారు. అయినప్పటికీ ప్రధాని నుంచి సానుకూల స్పందన రాలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, సమావేశాలను అధికారికంగా ప్రొరోగ్ చేయలేదని పేర్కొన్నారు.

కౌల్ అండ్ శక్ధేర్ పుస్తకాన్ని ప్రస్తావిస్తూ..

భారత పార్లమెంటరీ విధానాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథం 'కౌల్ అండ్ శక్ధేర్' ఎనిమిదో సంచికలోని 192వ పేజీని జైరాం రమేశ్ ప్రస్తావించారు. సాధారణంగా సభ నిరవధిక వాయిదాకు, సమావేశాల ప్రొరోగేషన్‌కు మధ్య రెండు నుంచి నాలుగు రోజుల వ్యవధి ఉంటుందని అందులో పేర్కొన్నట్లు తెలిపారు. అదే పేజీలోని ఫుట్‌నోట్ 53 ప్రకారం, 2015 నాటి వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ వ్యవధి



28 రోజులుగా నమోదైందని గుర్తుచేశారు. 2024లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రధాని మోదీ ప్రత్యేక సందేశం కూడా పంపారని పేర్కొన్నారు.

2008 నాటి రికార్డును ప్రస్తావించిన కేంద్ర మంత్రి

2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలోనూ పార్లమెంట్ సమావేశాలు 87 రోజుల పాటు ప్రొరోగ్ కాలేదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాశారు. దీనిపై జైరాం రమేశ్ స్పందిస్తూ.. అప్పట్లో ప్రత్యేక పరిస్థితుల కారణంగా అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే ఈ జాప్యం జరిగిందని పేర్కొన్నారు.

డీలిమిటేషన్ బిల్లుపై మరోసారి పోరాటం!

2008 నాటి పరిస్థితులకు, ప్రస్తుత పరిస్థితులకు చాలా తేడా ఉందని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. అమిత్ షాకు సమయం కల్పించి, డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడానికే ప్రస్తుత జాప్యం జరుగుతోందని ఆరోపించారు. గతంలో 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రతిపక్షాల ఐక్యత కారణంగా ఈ బిల్లు విషయంలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటాయని స్పష్టం చేశారు. అమిత్ షా అనుసరిస్తున్న బుల్డోజర్ రాజకీయాలను ఎదుర్కొంటామని జైరాం రమేశ్ హెచ్చరించారు.

88 రోజులుగా ప్రొరోగేషన్ పెండింగ్!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న ముగిశాయి. నవంబర్ 9 నాటికి ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు పూర్తయ్యాయి. దీంతో 2008లో నమోదైన 87 రోజుల రికార్డు అధిగమించబడిందని కాంగ్రెస్ పేర్కొంది. అయితే, పార్లమెంట్ సమావేశాలను అధికారికంగా ప్రొరోగ్ చేయడానికి రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదని జైరాం రమేశ్ ప్రస్తావించిన నిబంధనల ఆధారంగా చర్చ జరుగుతోంది. పార్లమెంట్ సమావేశాల ప్రొరోగేషన్ ఆలస్యంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష చర్చ జరగాలన్న కాంగ్రెస్ డిమాండ్ నేపథ్యంలో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

88 రోజులుగా ప్రొరోగ్ కాని పార్లమెంట్!

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, ఇప్పటికీ అధికారికంగా ప్రొరోగ్ (సమావేశాల ముగింపు ప్రకటన) కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటరీ చరిత్రలో అరుదైన పరిణామంగా నిలిచిన ఈ ఘటనతో 2008లో నమోదైన 87 రోజుల రికార్డు బద్దలైంది. ఆగస్టు 13న లోక్‌సభ, రాజ్యసభలను నిరవధికంగా వాయిదా వేసినప్పటికీ, అధికారికంగా ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ కాలేదు. నవంబర్ 9 నాటికి ఈ వ్యవధి 88 రోజులకు చేరింది.

రాజ్యాంగ సవరణ కోసమేనా జాప్యం?


వర్షాకాల సమావేశాలకు అధికారికంగా ముగింపు ప్రకటీం చకపోవడంతో పార్లమెంట్‌ను తక్కువ వ్యవధిలోనే తిరిగి సమావేశపరిచే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవు తున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును మరోసారి ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరిస్తోందనే చర్చ జరుగుతోం ది. ప్రతిపాదిత 131వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టి, లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచాలనే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మార్పులతో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయాలన్నది కేంద్రం లక్ష్యంగా చెబుతున్నారు.

గతంలో బిల్లుకు ఎదురుదెబ్బ

2026 ఏప్రిల్ 17న జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీంతో బిల్లు ఆమోదం పొందలేదు. ఈ నేపథ్యంలో మరోసారి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ప్రొరోగేషన్‌కు రాజ్యాంగంలో గడువు లేదు

పార్లమెంట్ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ఎన్ని రోజుల్లోగా అధికారికంగా ప్రొరోగ్ చేయాలనే విషయంపై రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదు. సాధారణంగా సభ నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు



రోజుల్లో ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని పార్లమెంటరీ విధానాలు సూచిస్తున్నాయి. ప్రస్తుత సమావేశాలను పొడిగించాలన్నా, ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలన్నా సంబంధిత నిబంధనల ప్రకారం ముందస్తు నోటీసులు అవసరం. కొత్తగా సమావేశాలను ఏర్పాటు చేయడానికి కనీసం 14 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే సమావేశాలు ఎక్కువకాలం ప్రొరోగ్ కాకుండా ఉన్నంత మాత్రాన అది రాజ్యాంగ విరుద్ధమని భావించలేము.

గతంలోనూ ఇలాంటి పరిణామాలు

భారత పార్లమెంట్ చరిత్రలో సభలు నిరవధికంగా వాయిదా పడిన తర్వాత కూడా ప్రొరోగేషన్ ఆలస్యమైన సందర్భాలు ఉన్నాయి.

2008: 87 రోజులు
1987: 76 రోజులు
1989: 54 రోజులు
2006: 49 రోజులు
2013: 49 రోజులు
1963: 41 రోజులు

2008లో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు జులై 21, 22 తేదీల్లో లోక్‌సభ సమావేశమైంది. అనంతరం సభను ప్రొరోగ్ చేయకుండా ఉంచారు. అక్టోబర్ 17న తిరిగి సమావేశమైన లోక్‌సభ, అక్టోబర్ 24న వాయిదా పడింది. డిసెంబర్ 10న మరోసారి సమావేశమైంది. ఈ క్రమంలో 87 రోజుల పాటు ప్రొరోగేషన్ జరగలేదు. తాజాగా ఆ రికార్డును ప్రస్తుత వర్షాకాల సమావేశాలు అధిగమించాయి.

కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు

పార్లమెంట్ సమావేశాలను ప్రొరోగ్ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. సాధారణంగా నిరవధిక వాయిదా తర్వాత రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని గుర్తుచేసింది. డీలిమిట ేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణ బిల్లును మరోసారి ప్రవ ేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందా? అని నిలదీసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా? అంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. మొత్తంగా పార్లమెంట్ సమావేశాల ప్రొరోగేషన్ జాప్యం, డీలిమిటేషన్ ప్రతిపాదనలు, మహిళా రిజర్వేషన్ల అమలు అంశాలు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధాన మంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించు కోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబూదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు. "ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.

ఎర్రకోట పేలుడు తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో కేంద్ర భద్రతా సంస్థలు దేశవ్యాప్తంగా నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారణ చర్యలను ముమ్మరం చేశాయి. గత ఏడాది కాలంలో సరిహద్దులకు అవతల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై భద్రతా దళాలు విస్తృతంగా దాడులు నిర్వహించాయి. ఈ క్రమంలో 300 మందికి పైగా ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధం ఉన్నవారిని అరెస్టు చేయగా, విదేశాల్లో తలదాచుకున్న 73 మంది మోస్ట్ వాంటెడ్ నిందితులను భారత్‌కు తీసుకొచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఎర్రకోట పేలుడు నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి దాడులను అడ్డుకునేందుకు కేంద్ర నిఘా సంస్థలు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 23న 'ప్రహార్: జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహం' ను ప్రవేశపెట్టాయి. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తామని 2026 సెప్టెంబర్‌లో జరిగిన రాష్ట్రాల డీజీపీలు, కేంద్ర భద్రతా సంస్థల అధిపతుల ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ వ్యూహంలో భాగంగా పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'షహజాద్ భట్టి నెట్‌వర్క్'పై దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్లలో 100కు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 300 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న హ్యాండ్ గ్రెనేడ్లు, అక్రమ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 26న చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద జాదీచీను ఉగ్రవాద సంస్థగా కేంద్రం ప్రకటించినట్లు పేర్కొన్నారు.

విదేశాల నుంచి 73 మంది నిందితుల అప్పగింత

ఉగ్రవాదులకు విదేశాల్లో ఆశ్రయం లభించకుండా కేంద్రం దౌత్యపరమైన చర్యలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రత్యేక 'ఎక్స్‌ట్రాడిషన్ పోర్టల్'ను ప్రారంభించింది. గత ఏడాది కాలంలో వివిధ దేశాల నుంచి 73 మంది కీలక ఉగ్రవాద నిందితులను భారత్‌కు తీసుకొచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

పేలుడు పదార్థాల విక్రయాలపై నిఘా

బాంబుల తయారీలో ఉపయోగించే అమ్మోనియం నైట్రేట్ విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యువతలో ఉగ్రవాద భావజాలం వైపు మొగ్గుచూపే సంకేతాలు, ప్రవర్తనలో వచ్చే మార్పులపై కూడా నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు వెల్లడించారు. "ఎర్రకోట పేలుడు కేసు ప్రత్యేకమైనది. ఇందులో అత్యంత అర్హత కలిగిన నిపుణులు పాలుపంచుకున్నారు. ప్రస్తుతం అమ్మోనియం నైట్రేట్, ఇతర పదార్థాల విక్రయాలపై ఆకస్మిక తనిఖీలతో పాటు పలు నియంత్రణ చర్యలు అమల్లో ఉన్నాయి" అని ఓ అధికారి పేర్కొన్నారు.

పలు ఉగ్రవాద మాడ్యూళ్ల నిర్వీర్యం

కేంద్ర భద్రతా సంస్థలు దేశవ్యాప్తంగా పలు ఆపరేషన్లు నిర్వహించి ఉగ్రవాద మాడ్యూళ్లను నిర్వీర్యం చేసినట్లు తెలిపాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం), లష్కరే-తైబా (ఎల్ఈటీ) వంటి నిషేధిత సంస్థలకు మద్దతుగా పనిచేస్తున్న వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఖలిస్థాన్ అనుకూల శక్తులపై కూడా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఖలిస్థాన్ జిందాబాద్ ఫోర్స్ వంటి సంస్థల నెట్‌వర్క్‌లను దెబ్బతీసినట్లు పేర్కొన్నారు. ఈ చర్యలతో సరిహద్దుల గుండా జరిగే ఆయుధాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంతో పాటు, పలువురు కీలక వ్యక్తులు అరెస్టయ్యారని తెలిపారు. బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద ముఠాలపైనా నిఘా పెంచారు. అసోం, పశ్చిమబెంగాల్, త్రిపుర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో జమాత్-ఉల్-ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జేవీబీ) భావజాలంతో ప్రభావితమైన 27 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి.

పదేళ్లలోనే పెను మార్పు..

భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

భారత్‌లో గత దశాబ్ద కాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. ఈ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు భారత్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. 2011లో దేశంలో అత్యంత పేదరికంలో ఉన్నవారి సంఖ్య 27.1 శాతంగా ఉండగా.. 2023 నాటికి అది 2.6 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. 'ది బిజినెస్ స్టాండర్డ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. భారత్ దాదాపు 49.6 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుంచి బయటపడేసింది. అమెరికా, రష్యా దేశాల మొత్తం జనాభా కంటే ఇది ఎక్కువ. ప్రపంచంలో పేదరికం అత్యంత వేగంగా తగ్గిన దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని నివేదిక పేర్కొంది. రోజుకు 4.2 డాలర్ల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకునే దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక ప్రమాణం ప్రకారం కూడా భారత్‌లో పేదరికం 2011లో 57.7 శాతం ఉండగా.. 2023 నాటికి 16.1 శాతానికి తగ్గింది. అయితే పేదరికాన్ని కొలిచే విధానాల్లో వచ్చిన మార్పులు కూడా ఈ గణాంకాలపై కొంత ప్రభావం చూపి ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పేదరికం తగ్గుదల ఒకేలా లేదని నివేదిక తెలిపింది. ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రాంతంలోనే దేశంలోని పేదల్లో 57 శాతం మంది నివసిస్తున్నట్లు వెల్లడించింది.

సంపాదకీయం

అనంతం.. అపోహ!

నవంబర్ 13, 2026 దగ్గరపడుతున్న కొద్దీ సామాజిక మాధ్యమాల్లో ఒకే ప్రశ్న తిరుగుతోంది: ప్రపంచం అంతమవుతుందా? ప్రళయ భయాలు ప్రతి కొన్నేళ్లకూ పుట్టుకొస్తూనే ఉంటాయి. కానీ ఈసారి వాటికి ఒక శాస్త్రీయ ముసుగుంది. ఈ తేదీని చెప్పింది జ్యోతిష్కులు కాదు, ప్రముఖ సైన్స్ పత్రికలో ప్రచురితమైన పరిశోధన. 1960 నవంబర్ 4న అమెరికాలోని సైన్స్ పత్రిక 'డూమ్స్‌డే: ఫ్రైడే, నవంబర్ 13, ఏడీ 2026' అనే పేరుతో ఒక అధ్యయనాన్ని ప్రచురించింది. ఆస్ట్రియన్-అమెరికన్ శాస్త్రవేత్త హైన్జ్ వాన్ ఫోర్‌స్టర్ ఈ పరిశోధనకు నాయకత్వం వహించారు. ఇల్లినాయి వర్శిటీలో పనిచేసిన ప్యాట్రిషియా మోరా, లారెన్స్ అమియట్ ఆయనకు తోడుగా ఉన్నారు. వీరు క్రీస్తుశకం ఆరంభం నుంచి 1958 వరకు అందుబాటులో ఉన్న 24 జనాభా అంచనాలను పరిశీలించారు. జనాభా ఒకే వేగంతో పెరగదని, పెరిగే కొద్దీ ఆ పెరుగుదల వేగం పెరుగుతుందని భావించారు. దీన్ని 'హైపర్‌బోలిక్ గ్రోత్' అంటారు. మనుషులు కలిసి పనిచేయడం, ఒకరికొకరు సాయం చేసుకోవడం, సమాజాలు ఏర్పరచుకోవడం వల్ల ప్రకృతి పెట్టే పరిమితులను అధిగమిస్తారని వారి నమూనా చెప్పింది. ఆ లెక్క ప్రకారం 2026 నవంబర్ మధ్యలో జనాభా 'అనంతం' అనే గణిత బిందువుకు చేరుతుంది. అసలు ఈ తేదీ ఎంపికలో ఒక చమత్కారం కూడా ఉందని పరిశోధకులు చెబుతారు. నవంబర్ 13 వాన్ ఫోర్‌స్టర్ పుట్టినరోజు కాబట్టి దాన్ని సరదాగా ఎంచుకున్నారని అంటారు. ఇక్కడ అర్థం చేసుకోవాల్సిన విషయం ఒక్కటే. 'అనంతం' అంటే భూమిపై అంతులేనంత మంది ప్రజలు ఉంటారని కాదు. ఒక ఫార్ములాను సుదూర భవిష్యత్తు వరకు లాగి, పరిస్థితులేవీ మారవని అనుకుంటే వచ్చే గణిత ఫలితమే అది. ఆ ఫార్ములా చెల్లని చోటును చూపించే సంకేతం మాత్రమే. పర్యావరణం, వనరులు, జనన-మరణాల రేట్లను పట్టించుకోకుండా ఈ లెక్కను అమలు చేయలేమని పరిశోధకులకు కూడా తెలుసు. 'డూమ్స్‌డే' అనే పదం ఇక్కడ జనాభా పెరుగుదల ఎంత భయంకరంగా ఉండవచ్చో చెప్పడానికి వాడిన హెచ్చరిక భాష మాత్రమే. దాన్ని ప్రపంచం అంతమయ్యే ముహూర్తంగా చదవడం పెద్ద పొరపాటు.

అయితే నేటి సామాజిక మాధ్యమాల యుగంలో అపోహలు నిజంకంటే వేగంగా ప్రయాణిస్తాయి. ఈ కథకు మరో మలుపు ఈజిప్ట నుంచి వచ్చింది. 1964 నవంబర్ 29న 'వతానీ' అనే ఈజిప్ట వార్తాపత్రికలో మిషెల్ టెక్లా రాసిన ఒక కథనం ప్రచురితమైందని చెబుతారు. ఇటీవల దాని ప్రతి బయటపడింది. 2026 నవంబర్ 13న ప్రపంచం అంతమవుతుందని ఆ కథనం శీర్షికలో ఉందంటూ ఈజిప్టలోని పలు మీడియా సంస్థలు దాన్ని మళ్లీ ప్రచురించాయి. ఆరు దశాబ్దాల తర్వాత అది సంచలనంగా మారింది. కానీ ఇక్కడ ఒక తేడాను గుర్తించాలి. ఒక పత్రికలో వచ్చిన వ్యాసం వేరు, శాస్త్రీయ అధ్యయనం వేరు. తేదీని ప్రస్తావించిన పరిశోధనను వాన్ ఫోర్‌స్టర్ బృందం చేసింది, టెక్లా కాదు. టెక్లా వ్యాసంలో అసలు ఏముందో పూర్తిగా చదివి, శాస్త్రీయ అధ్యయనంతో పోల్చకుండా అన్నింటినీ ఒకే గాటన కట్టడం సరైంది కాదు. ఇప్పుడు వినిపిస్తున్న వాదనల్లో కొన్ని జనాభా లెక్కలను, మరికొన్ని సౌర కార్యకలాపాలను, వాతావరణ మార్పులను, ప్రకృతి విపత్తులను కలిపి భయపెడుతున్నాయి. ఇందులో 'సోలార్ యాక్టివిటీ' వాదన అందరినీ ఎక్కువగా ఆకర్షిస్తోంది. అసాధారణ సౌర కార్యకలాపాల వల్ల ఆ రోజున భూ అయస్కాంత క్షేత్రం దెబ్బతింటుందని ప్రచారం చేస్తున్నారు. నిజానికి సౌర తుపానులు కొత్త విషయం కాదు. సూర్యుడి కార్యకలాపాలు సుమారు 11 ఏళ్ల చక్రంలో పెరుగుతూ, తగ్గుతూ ఉంటాయి. ఇప్పుడు నడుస్తున్న 25వ సౌర చక్రం 2019 డిసెంబర్‌లో మొదలైంది. తాజా పరిశీలనల ప్రకారం దాని గరిష్ఠ స్థాయి 2024 అక్టోబర్‌లో వచ్చినట్లు భావిస్తున్నారు. అప్పటి నుంచి కార్యకలాపాలు క్రమంగా తగ్గుతున్నాయి. అయినా తగ్గుదల దశలోనూ బలమైన సౌర జ్వాలలు, తుపానులు వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2026 ఫిబ్రవరిలో కూడా శక్తివంతమైన సౌర జ్వాల నమోదైంది. ఇవి ఉపగ్రహాలకు, నావిగేషన్ వ్యవస్థలకు, విద్యుత్ గ్రిడ్లకు అంతరాయం కలిగించగలవు. అందుకే శాస్త్రవేత్తలు వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. కానీ ఇది ఒక నిర్దిష్ట తేదీన భూమిని సూర్యుడు నాశనం చేస్తాడనే వాదనకు ఆధారం కాదు. ఖగోళ శాస్త్రవేత్త ఇమాద్ ముజాహిద్ చెప్పినట్లు, నవంబర్ 13న భూమికి ముప్పు కలిగించే ఖగోళ సంఘటనేదీ జరగదు. ఈ తేదీపై ప్రచారం ఖగోళ నిపుణుల హెచ్చరికల నుంచి వచ్చింది కాదు. శాస్త్రీయ ఆధారాలు లేకుండా కొందరు వ్యక్తులు, సంస్థలు దాన్ని వ్యాప్తి చేస్తున్నారు. సౌర కార్యకలాపాలకూ, వాన్ ఫోర్‌స్టర్ పరిశోధనకూ ఎలాంటి సంబంధం లేదు.

మరి ఆ 1960 నాటి లెక్క ఎందుకు నిజం కాలేదు? కారణం సులువే. గతంలో కనిపించిన పెరుగుదల ఎప్పటికీ అలాగే కొనసాగుతుందని అది అనుకుంది. కానీ మనిషి సమాజం ఒకే దారిలో నడవదు. విద్య పెరిగింది, ఆరోగ్య సేవలు మెరుగయ్యాయి, నగరీకరణ పెరిగింది, కుటుంబ నియంత్రణ అవగాహన విస్తరించింది, ముఖ్యంగా మహిళలకు చదువు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. వీటి ప్రభావంతో పిల్లల సంఖ్య తగ్గింది. ప్రపంచ జనాభా పెరుగుదల రేటు 1960లలోనే అత్యధిక స్థాయికి చేరి, ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఆ అధ్యయనం వచ్చిన నాటికి ప్రపంచ జనాభా సుమారు 300 కోట్లు. నేడు 800 కోట్లు దాటింది. అంటే మనుషులు గణనీయంగా పెరిగారు. అయినా వారి సమీకరణం చూపిన 'అనంతం' దరిదాపులకైనా చేరలేదు. ఐక్యరాజ్యసమితి 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2024' నివేదిక ప్రకారం, 2024లో సుమారు 820 కోట్లు ఉన్న జనాభా 2080ల మధ్య నాటికి దాదాపు 1,030 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఆ తర్వాత నెమ్మదిగా తగ్గి, 2100 నాటికి సుమారు 1,020 కోట్లకు చేరుతుంది. అంటే ఈ శతాబ్దంలోనే మన జనాభా శిఖరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ కథ మనకు మూడు పాఠాలు చెబుతుంది. మొదటిది, గణిత నమూనాలు ఊహలపై నిలబడతాయి, ఆ ఊహలు మారితే ఫలితాలూ మారతాయి. రెండోది, ఆకర్షణీయమైన శీర్షికను చూసి అసలు విషయం చదవకుండా నమ్మడం ప్రమాదకరం. మూడోది, మీడియా సంస్థలు పాత కథనాలను మళ్లీ తవ్వి ప్రచురించేటప్పుడు సందర్భాన్ని, ఆధారాలను స్పష్టంగా చెప్పాలి. కాబట్టి ఈ శుక్రవారం భయపడాల్సింది ఏమీ లేదు. అది మరో సాధారణ రోజే. కావాల్సింది ఒక్కటే: ప్రతి వైరల్ సమాచారాన్ని 'ఆధారం ఏంటి?' అని ప్రశ్నించే అలవాటు. ఆ అలవాటు ఉంటే ఏ తేదీ మనల్ని భయపెట్టలేదు!

పనికొచ్చే పలుకు



శిఖరంమీద చలి!

ఎత్తుకు వెళ్లే కొద్దీ గాలి పలుచబడుతుంది. పర్వతారోహకులకు ఇది తెలుసు. జీవితంలో ఎదిగేటప్పుడు కూడా ఇలాగే జరుగుతుంది. విజయం పెరిగే కొద్దీ మన చుట్టూ ఉండే మనుషులు తగ్గుతారు. దీన్ని కథతో చూద్దాం. ఒక చిన్న ఊరి నుంచి వచ్చిన యువకుడు (ఇది ఉదాహరణ కోసం చెప్పే కథ) ఏళ్ల తరబడి కష్టపడి మంచిస్థాయికి చేరాడు. పండగకు ఊరికి వెళ్తే పాత స్నేహితులు "నువ్వు మారిపోయావురా" అన్నారు. ఇంట్లో తన ఒత్తిడి గురించి చెప్పబోతే, "నీకేం, బాగానే ఉన్నావు కదా" అని తేలిగ్గా తీసుకున్నారు. తిరిగి వచ్చేటప్పుడు అతను మనసులో అనుకున్నాడు: "అందరి మధ్యలో ఉన్నా నేనొక్కడినే ఉన్నాను."

ఇలా ఎందుకు జరుగుతుంది?

దీనికి మూడు కారణాలు ఉన్నాయి.

ఆలోచనల దూరం: మీ బాధ్యతలు, నిర్ణయాల బరువు పెరుగుతాయి. ఆ బరువు అనుభవించని వారికి అర్థం కాదు.

ప్రాధాన్యతల మార్పు: మీ సమయం, మాటలు, లక్ష్యాలు మారతాయి. పాత స్నేహితులకు అది "దూరం"లా కనిపిస్తుంది.

పోలిక: కొందరు మీ విజయాన్ని చూసి తమ లోటును గుర్తు చేసుకుంటారు. అప్పుడు వారికి మీతో మాట్లాడటం కష్టమవుతుంది. ఇందులో ఎవరి తప్పూ లేదు. ఇది ఎదుగుదలలో సహజంగా వచ్చే మార్పు. మరి, ఈ ఒంటరితనాన్ని ఎలా వాడుకోవాలి?

ఒంటరితనాన్ని ఏకాంతంగా మార్చుకోండి. ఒంటరితనం అంటే లోటు, ఏకాంతం అంటే ఎంపిక. రోజులో ఒక గంట ఫోన్ లేకుండా గడపండి. చదవండి, రాయండి, మీ లక్ష్యాల గురించి ఆలోచించండి. గొప్ప ఆలోచనలు చాలావరకు ఇలాంటి నిశ్శబ్ద క్షణాల్లోనే పుడతాయి.

కొత్త తోటి ప్రయాణికులను వెతకండి. మీ స్థాయి సమస్యలు తెలిసినవారు ఎక్కడో ఉంటారు. మీకంటే ముందు నడిచిన గురువులు, మీతో సమానంగా నడుస్తున్న సహచరులు, మీ వెనుకొచ్చే యువకులు. ఇలాంటి వారితో నెలకు ఒక్కసారైనా మనసు విప్పి మాట్లాడండి.

పాత బంధాలను వదలకండి, కానీ అంచనాలు మార్చుకోండి. ప్రతి ఒక్కరూ మిమ్మల్ని పూర్తిగా అర్థం చేసుకోవాలని ఆశించకండి. స్నేహితుడు స్నేహితుడిగా, కుటుంబం కుటుంబంగా మీ జీవితంలో ఉంటే చాలు. వారానికి ఒక ఫోన్ కాల్ చేయండి. మీ గురించి చెప్పడం కంటే వారి గురించి అడగండి. బంధాలు ఇలాగే నిలుస్తాయి.

మీ ప్రయాణాన్ని పంచుకోండి. మీ అనుభవాలను రాయండి లేదా చిన్న సమూహాలకు చెప్పండి. మీరు ఇతరులకు మార్గం చూపినప్పుడు, మీకు అర్థం చేసుకునే మనుషులు దొరుకుతారు.

శరీరాన్ని కూడా చూసుకోండి. నిద్ర, నడక, వ్యాయామం ఒంటరితనం భారాన్ని చాలా తగ్గిస్తాయి. మనసు బరువెక్కినప్పుడు శరీరం బలంగా ఉంటే నిలబడగలం.

చివరి మాట..

ఒంటరితనం భారంగా మారి, రోజువారీ జీవితాన్ని దెబ్బతీస్తోందని అనిపిస్తే, మీకు నమ్మకమైన వారితో లేదా కౌన్సెలర్‌తో మాట్లాడటానికి సంకోచించకండి. సహాయం కోరడం బలహీనత కాదు, తెలివైన నిర్ణయం.

శిఖరం మీద చలి ఉంటుంది. కానీ అక్కడి నుంచి కనిపించే దృశ్యం, కిందివారికి ఎప్పటికీ కనిపించదు. కాబట్టి ఆగకండి. చలిని తట్టుకోవడానికి వెచ్చని దుస్తులు, తోడుగా కొందరు సహచరులు, లోపల ఒక చిన్న దీపం.. ఇవి ఉంటే చాలు, ప్రయాణం సాగుతూనే ఉంటుంది.


ఇరాన్‌పై ట్రంప్ వెనకడుగు?



అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజకీయ ప్రయాణంలో కీలక మలుపుగా మారాయి. ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌లోనూ డెమోక్రాట్లు పట్టు సాధించారు. దీంతో శ్వేతసౌధం, సెనేట్, ప్రతినిధుల సభ.. ఈ మూడింటిపై రిపబ్లికన్లకు ఇన్నాళ్లూ ఉన్న ఆధిపత్యం ముగిసింది. ఎన్నికలకు ముందు సెనేట్‌లో రిపబ్లికన్లకు 53--47 ఆధిక్యం ఉండేది. ఈసారి ఏడు స్థానాలు డెమోక్రాట్ల చేతికి వెళ్లాయి. టెక్సాస్, సౌత్ కరోలినా వంటి సంప్రదాయ రిపబ్లికన్ కంచుకోటల్లోనూ ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో 12 కోట్లకు పైగా ఓట్లు పోలవడం ఒక రికార్డు. ప్రజల్లో ఎంత ఆగ్రహం, ఎంత ఆసక్తి ఉన్నాయో ఇది చెబుతోందని విశ్లేషకులు అంటున్నారు. ఓటు వేసిన వారిలో గణనీయమైన భాగం ట్రంప్‌పై వ్యతిరేకత చూపడానికే ఓటు వేశామని ఎగ్జిట్ పోల్ సర్వేల్లో చెప్పారు. ఈ ఫలితాల తర్వాత ట్రంప్ మాటల్లో మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా ఇరాన్ విషయంలో ఆయన కొంత వెనక్కి తగ్గినట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఇరాన్ అణు కార్యక్రమంపై ఒప్పందం కుదిరి, ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటే.. ఆ దేశంపై మళ్లీ దాడులు చేసే అవకాశం చాలా తక్కువని ఆయన తాజాగా చెప్పారు. కానీ వెంటనే ఒక హెచ్చరికనూ జోడించారు. చర్చలు విఫలమైతే దాడులకు వెనకాడబోమని, మూడు విమాన వాహక నౌకలు సిద్ధంగా ఉన్నాయని, కొన్ని గంటల్లోనే ఇరాన్‌లోని 38 వంతెనలను ధ్వంసం చేయగలమని అన్నారు. ఒకవైపు శాంతి మాట, మరోవైపు బెదిరింపు.. ఈ ద్వంద్వ శైలి ట్రంప్‌కు కొత్త కాదు. అయినా ఈసారి ఆయన ప్రకటనల్లో 'ఒప్పందం' అనే పదానికి ఎక్కువ ప్రాధాన్యం కనిపిస్తోంది. కారణం లేకపోలేదు. ఈ యుద్ధం అమెరికాకూ, ప్రపంచానికీ భారీ మూల్యాన్నే మిగిల్చింది. ఈ ఏడాది ఆరంభంలో మొదలైన ఘర్షణల్లో హర్మూజ్ జలసంధి చాలాకాలం స్తంభించిపోయింది. ఒక దశలో చమురు ధరలు బ్యారెల్‌కు వంద డాలర్లు దాటాయి. ఇంధన ధరల భారం సామాన్యుల జేబులపై పడి అసంతృప్తిని పెంచిందన్న విశ్లేషణలు ఉన్నాయి.

యుద్ధాన్ని ముగించేందుకు ఇప్పటివరకు జరిగిన ప్రయత్నాలు పూర్తి ఫలితాన్ని ఇవ్వలేదు. ఏప్రిల్‌లో పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. జూన్‌లో 60 రోజుల మధ్యంతర ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం హర్మూజ్ గుండా నౌకల రాకపోకలకు రుసుము లేకుండా అనుమతి ఇవ్వాలి. అమెరికా తన దిగ్బంధనాన్ని ఎత్తివేయాలి. కానీ జులైలో చమురు నౌకలపై దాడులు జరిగాయి. దీనికి ఇరాన్ కారణమని అమెరికా ఆరోపించింది. అంతే, ఒప్పందం కుప్పకూలింది. మళ్లీ దాడులు, ప్రతిదాడులు మొదలయ్యాయి. ఆ ఒప్పందంలోని అస్పష్టమైన నిబంధనలే దాని వైఫల్యానికి కారణమన్న విమర్శలూ వినిపించాయి. ఇప్పుడు ఖతార్ రంగంలోకి దిగి కొత్త ప్రతిపాదనలతో మధ్యవర్తిత్వం నడుపుతోంది. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్ థానీతో ట్రంప్ సోమవారం భేటీ కానున్నారని తాజా సమాచారం. ఇది శాంతి యత్నాల్లో కీలక ఘట్టంగా కనిపిస్తోంది. ఇరాన్ ఆలోచన మాత్రం ఇంకా స్పష్టంగా లేదు. ట్రంప్ పార్టీ ఓటమి టెహ్రాన్‌కు నైతిక బలాన్ని ఇచ్చిందన్న అభిప్రాయం ఉంది. అందువల్ల చర్చల్లో ఇరాన్ పెద్దగా రాయితీలు ఇస్తుందని ఆశించలేం. ఇక్కడే అమెరికా రాజకీయాల్లో 'లేమ్ డక్ విండో' ప్రస్తావన వస్తోంది. కొత్తగా ఎన్నికైన సభ్యులు వచ్చే ఏడాది జనవరిలో ప్రమాణ స్వీకారం చేసే వరకు ప్రస్తుత కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల మెజార్టీ కొనసాగుతుంది. అంటే సుమారు రెండు నెలలు ట్రంప్‌కు ఇంకా చేతినిండా అధికారం ఉంది. చరిత్ర చూస్తే, మధ్యంతర ఓటమి తర్వాత అధ్యక్షులు ఈ కాలాన్ని వాడుకున్న ఉదాహరణలు ఉన్నాయి. 1994లో బిల్ క్లింటన్ వివాదాస్పద 'గాట్' వాణిజ్య ఒప్పందాన్ని ఇదే కాలంలో ఆమోదింపజేశారు. 2010లో బరాక్ ఒబామా రష్యాతో 'న్యూ స్టార్ట్' అణ్వాయుధ కుదింపు ఒప్పందానికి కాంగ్రెస్ ఆమోదం సాధించారు. 2014లో క్యూబాతో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ట్రంప్ స్వయంగా 2018లో సిరియా నుంచి సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. మధ్యంతర ఓటమి తర్వాత అధ్యక్షులు అనూహ్య నిర్ణయాలు తీసుకోవడం అమెరికా చరిత్రలో కొత్త కాదని ఇవి చెబుతున్నాయి.

మరి ఈ రెండు నెలల్లో ట్రంప్ ముందున్న మార్గాలేమిటి? ఆయన పాలన చాలావరకు ఒబామా నిర్ణయాలకు వ్యతిరేకంగా సాగినట్లు కనిపిస్తుంది. ఒబామా హయాంలో ఇరాన్, క్యూబాలతో సంబంధాలు మెరుగుపర్చుకునే ప్రయత్నాలు జరిగాయి. ట్రంప్ శైలి దీనికి పూర్తి భిన్నం. అందుకే ఆయన ముందు ఈ రెండు దేశాలే బలమైన ఆప్షన్లుగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసి 'విజయం సాధించాం' అని ప్రకటించుకోవడం సులువైన దారిగా కొందరు భావిస్తున్నారు. మరింత తీవ్రమైన చర్యలవైనా ఊహాగానాలు ఉన్నాయి. ఇరాన్ తన అణు స్థావరాల వద్ద ప్రజలకు అయోడిన్ బిళ్లలు పంచుతోందన్న వార్తలు ఆ భయాలకు అద్దం పడుతున్నాయి. అయితే ఇవన్నీ అంచనాలే తప్ప ఖరారైన నిర్ణయాలు కావు. మరోవైపు, ఆర్థికంగా చితికిపోయిన క్యూబా ఆయనకు సులువైన లక్ష్యం కావచ్చన్న చర్చ కూడా ఉంది. వెనెజువెలాలో మాదిరిగా సైనిక చర్యకు దిగుతారా, లేక అమెరికా కంపెనీలకు అవకాశాలు ఇచ్చేలా అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి చమురు సరఫరాను పునరుద్ధరిస్తారా అన్నది ప్రశ్నార్థకం. ఇరాన్‌తో ఇప్పటికే ఘర్షణలో ఉన్న అమెరికా మరో సైనిక చర్య జోలికి వెళ్లకపోవచ్చన్నది ఎక్కువమంది అంచనా. ఒక విషయం మాత్రం స్పష్టం. ఇకపై ట్రంప్ నిర్ణయాలు ఎవరికీ జవాబుదారీ కాని వ్యవహారంగా ఉండవు. కాంగ్రెస్‌లో డెమోక్రాట్లకు ఇప్పుడు బడ్జెట్ చర్చల్లో పైచేయి ఉంటుంది. విచారణలు జరిపే అధికారం, కీలక నియామకాలను అడ్డుకునే అవకాశం వారికి లభిస్తాయి. ప్రజలు కోరుకుంటున్నది యుద్ధాల కొనసాగింపు కాదు, ధరల నుంచి ఉపశమనం, ప్రశాంతత అని ఎన్నికల తీర్పు చెబుతోందన్నది సాధారణ అభిప్రాయం. ఈ పరిణామాలు భారత్‌కు కూడా కీలకమే. మన ముడి చమురు అవసరాల్లో పెద్ద భాగం గల్ఫ్ నుంచే వస్తుంది. అక్కడ ఉపాధి పొందుతున్న లక్షలాది భారతీయుల్లో, ముఖ్యంగా తెలుగు కుటుంబాల్లో ఈ యుద్ధం ఆందోళన రేపింది. అందువల్ల యుద్ధం ఎంత త్వరగా ముగిస్తే అందరికీ అంత మేలు. అయితే కాగితంపై కుదిరే ఒప్పందం సరిపోదు. గత ఒప్పందం కూలిన అనుభవం చూపినట్లు, స్పష్టమైన నిబంధనలు, ఇరు పక్షాల చిత్తశుద్ధి ఉన్నప్పుడే శాంతి నిలుస్తుంది. ట్రంప్ మాట నిజంగా వెనకడుగా, లేక కొత్త ఎత్తుగడా అన్నది రానున్న రెండు నెలలు తేల్చనున్నాయి. ■




పని చేస్తున్నప్పుడు మీ ఆలోచనలన్నీ పనిపైనే ఉండాలి. కుటుంబంతో గడిపేటప్పుడు ఫోన్‌లు, బాధ్యతలు, ఇతర ఆలోచనలను పక్కనపెట్టి వారితో మనస్ఫూర్తిగా సమయం గడపాలి. విశ్రాంతి తీసుకునే వేళ మనసుకు కూడా విశ్రాంతినివ్వాలి. ఎందుకంటే శరీరం ఒకచోట ఉండి, మనసు మరోచోట తిరుగుతుంటే జీవితంలోని ఏ అనుభూతినీ పూర్తిగా ఆస్వాదించలేం. ప్రతి క్షణానికి దాని సమయాన్ని, ప్రాధాన్యతను ఇవ్వగలిగితేనే జీవితం మరింత అర్థవంతంగా, ఆనందంగా మారుతుంది. ఏం చేస్తున్నామన్నది కాదు.. చేస్తున్నప్పుడు ఎంతగా అందులో లీనమయ్యామన్నదే ముఖ్యం.


-మహాదేవ

వింతల్లో వింతలు

గోకించుకోవడానికీ ఓ సెలూన్



మసాజ్‌లు, స్పా సెంటర్లు చూసుంటారు.. కానీ గోకించుకునేందుకు ప్రత్యేకంగా సెలూన్లు ఉండటం ఎప్పుడైనా విన్నారా? చైనాకు చెందిన వ్యాపారవేత్త ఈ వింత ఆలోచనతో రెండు ప్రత్యేక సెలూన్లు ప్రారంభించాడు. ఒత్తిడితో సతమతమయ్యే కస్టమర్లు ఇక్కడికి వచ్చి సున్నితంగా గోకించుకుంటూ రిలాక్స్ అవుతారట. ఇందుకోసం ప్రత్యేకంగా డబ్బులు కూడా చెల్లిస్తారు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే.. ఈ రెండు సెలూన్ల ద్వారా అతడు నెలకు 15 వేల యువాన్లకు పైగా సంపాదిస్తున్నాడట! ఇక్కడ గంట సేపు గోకించుకోవాలంటే సుమారు 300 యువాన్లు (రూ.4 వేలకుపైగా) చెల్లించాలి. సిబ్బంది ప్రత్యేకమైన ప్లాస్టిక్ గోళ్లతో వీపు, శరీరంపై మెల్లగా గోకుతారట. మసాజ్ కంటే ఇదే ఎక్కువ హాయినిస్తోందని కొందరు కస్టమర్లు చెబుతున్నారట. ఇప్పటికే ఈ వ్యాపారం లాభాల బాట పట్టడంతో దేశవ్యాప్తంగా మరో 100 సెలూన్లు ప్రారంభించాలని ఆ వ్యాపారవేత్త ప్లాన్ చేస్తున్నాడు. మసాజ్‌తో రిలాక్స్ అయ్యే రోజులు పోయాయేమో.. ఇప్పుడు గోకించుకుంటేనే హాయిగా ఉంటుందన్నమాట!




డబ్బింగ్‌లో 'దాదా' బిజీ


నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'దాదా'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి ప్రమోషన్లకు శ్రీకారం చుట్టిన చిత్రబృందం.. నవంబర్ 13న 'దాదా ధమాకా' పేరుతో తొలి పాటను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగవంతం చేసింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి మరో కీలక షెడ్యూల్ షూటింగ్ చేయాల్సి ఉంది. అయితే, ఇప్పటికే పూర్తయిన చిత్రీకరణ భాగానికి బాలకృష్ణ ఈ వారం చివర్లో డబ్బింగ్ చెప్పనున్నట్లు సమాచారం. అనుకున్న సమయానికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో చిత్రబృందం పనులను సమాంతరంగా కొనసాగిస్తోంది. ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్ 24న విడుదల చేయాలని నిర్ణయించారు. ఇక ఈ సినిమాలో కాజల్ అగర్వాల్, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తుండగా, మంచు మనోజ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' మంచి విజయాన్ని అందుకుంది. ఆ సినిమా తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న రెండో చిత్రం కావడంతో 'దాదా'పై సహజంగానే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ఈ సినిమాలో బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. మరి ఈసారి బాలయ్య ఎలాంటి మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నారో చూడాలి!

'రామాయణ'కు పోటీగా సూర్య 'సీన్'..

బాక్సాఫీస్ వద్ద భారీ చిత్రాల మధ్య పోటీ నెలకొన్నా.. చిన్న సినిమా తన సత్తా చాటితే వసూళ్లను ఆపడం ఎవరి తరమూ కాదు. ప్రస్తుతం ఇదే విషయాన్ని నిరూపిస్తోంది సూర్య నటించిన తమిళ చిత్రం 'సీన్'. సుమారు రూ.2,000 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన 'రామాయణ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తూ, తొలి వీకెండ్‌లోనే రూ.500 కోట్ల వసూళ్లు సాధించింది. అయినప్పటికీ, ఈ భారీ చిత్రం పోటీని తట్టుకుని 'సీన్' కూడా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది.

ఆదివారం నాటి టికెట్ విక్రయాలే ఇందుకు నిదర్శనం. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో ఒక్కరోజే ఈ సినిమా 5.16 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. 'రామాయణ'తో పోలిస్తే బడ్జెట్, స్టార్ కాస్ట్, విడుదలైన భాషల పరంగా చిన్న చిత్రమైనప్పటికీ.. ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకుంది. అంతేకాదు.. విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటడం విశేషం. దీంతో దీపావళి బాక్సాఫీస్ పోటీలో 'సీన్' గట్టి పోటీదారుగా నిలిచింది. జితు మాధవన్ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో సూర్య ప్రధాన పాత్ర పోషించగా, సజ్రియా ఫహద్, నస్లెన్ కీలక పాత్రల్లో నటించారు. భారీ చిత్రాల హడావుడిలోనూ కంటెంట్, ప్రేక్షకుల ఆదరణతో చిన్న సినిమా ఎలా సత్తా చాటగలదో 'సీన్' మరోసారి నిరూపిస్తోంది.






'జార్జ్ రెడ్డి' కోసం స్పెషల్ సాంగ్..

హీరో శర్వానంద్, దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'జార్జ్ రెడ్డి'. ఈ చిత్రంపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనగా.. తాజాగా సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ పాటలో శర్వానంద్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ లుక్‌ను కూడా ఖరారు చేసినట్లు సమాచారం. అంతేకాదు, ఈ స్పెషల్ సాంగ్‌లో ఓ యంగ్ హీరోయిన్ కూడా సందడి చేయనుందనే టాక్ వినిపిస్తోంది. ఈ పాట సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయట. ఇక కథ విషయానికి వస్తే.. ఇందులో శర్వానంద్ ఓ జూనియర్ సైంటిస్ట్ పాత్రలో కనిపించబోతున్నాడు. అతడి పాత్ర చుట్టూ సాగే డ్రామా ఆసక్తికరంగా ఉంటుందని, శ్రీను వైట్ల మార్క్ కామెడీతో పలు ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరిస్తాయని తెలుస్తోంది. హీరోయిన్‌గా మానస వారణాసి నటిస్తోంది. శర్వానంద్, మానస మధ్య లవ్ ట్రాక్ ట్రెండీగా, సరదా సన్నివేశాలతో వినోదాత్మకంగా సాగనుందని సమాచారం. అనీల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరి శ్రీను వైట్ల తనదైన కామెడీ టైమింగ్‌తో శర్వానంద్‌కు ఎలాంటి విజయాన్ని అందిస్తారో చూడాలి!



'డ్రాగన్' క్లైమాక్స్‌లో ఎన్టీఆర్ విశ్వరూపం..



యంగ్ టైగర్ ఎన్టీఆర్, యాక్షన్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ వచ్చినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. సమాచారం ప్రకారం.. డిసెంబర్ మొదటి వారంలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో సినిమా క్లైమాక్స్‌ను చిత్రీకరించనున్నారట. ఈ కీలక షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌పై కొన్ని భారీ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించేందుకు ప్రశాంత్ నీల్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. క్లైమాక్స్ చిత్రీకరణ పూర్తయిన తర్వాత ఓ పాటను కూడా షూట్ చేయనున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన అంశంకూడా వినిపిస్తోంది. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమాల్లో బ్లాక్‌అండ్ గ్రే షేడ్స్‌తో కూడిన విజువల్స్ ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే 'డ్రాగన్'లో మాత్రం ఈ ఫార్మాట్‌కు భిన్నంగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను పూర్తిగా కలర్‌ఫుల్‌గా చూపించనున్నారట. ఈ విభిన్నమైన విజువల్ ట్రీట్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందని టాక్. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్రెజెన్స్‌కు ప్రశాంత్ నీల్ యాక్షన్ శైలి తోడవుతుండటంతో ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి వెండితెరపై 'డ్రాగన్' ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలి!



నెట్‌ఫ్లిక్స్‌లోకి 'రణబాలి'..

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా లిలి'రణబాలి' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది.లిలి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని అధికారికంగా ప్రకటించింది. నవంబర్ 13 నుంచి తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. "సింగనమల బొబ్బిలి రణబాలి వస్తున్నాడు" అంటూ నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 16న దసరా కానుకగా థియేటర్లలో విడుదలైంది. 1800వ దశకంలో రాయలసీమను కుదిపేసిన కరువు పరిస్థితులు, బ్రిటిష్ పాలకులపై సాగిన పోరాటం నేపథ్యంలో కథ సాగుతుంది. ఇందులో రణబాలి పాత్రలో విజయ్ దేవరకొండ, జయమ్మగా రష్మిక మందన్న నటించారు. భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. టీ-సిరీస్ సమర్పణలో రూపొందిన ఈ సినిమాకు ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ స్వరాలు అందించారు. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్రలో కనిపించారు.

థియేటర్లలో ఈ సినిమాకు మిశ్రమ స్పందన లభించినప్పటికీ, విజయ్-రష్మిక జోడీ కెమిస్ట్రీకి మంచి ప్రశంసలు దక్కాయి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసినటించిన మూడో చిత్రమిది. వివాహానంతరం జంటగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి సినిమా కావడం కూడా ప్రత్యేకత. థియేటర్లలో సినిమాను మిస్ అయిన ప్రేక్షకులకు ఇప్పుడు ఓటీటీలో చూసే అవకాశం లభించనుంది. మరి డిజిటల్ వేదికపై 'రణబాలి' ఎలాంటి ఆదరణ పొందుతాడో చూడాలి!



'డెమోంటే కాలనీ 3' రిలీజ్ డేట్ ఫిక్స్..

తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి ఆదరణ సంపాదించుకున్న తమిళ హారర్ ఫ్రాంచైజీ 'డెమోంటే కాలనీ'. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు భాగాలు ప్రేక్షకులను అలరించగా.. ఇప్పుడు మూడో భాగం థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. తాజాగా 'డెమోంటే కాలనీ 3' విడుదల తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. పలు వాయిదాల అనంతరం ఈ చిత్రాన్ని 2027 పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న చిత్రానికి అజయ్ జ్ఞానముత్తు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో అరుల్ నిధి హీరోగా నటిస్తుండగా, ప్రియా భవానీ శంకర్ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. అర్చనా రవిచంద్రన్, మీనాక్షి గోవిందరాజన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే సినిమా ప్రమోషన్లను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇక ఈ ఫ్రాంచైజీ విషయానికి వస్తే.. 2015లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా చిన్న సినిమాగా విడుదలైన 'డెమోంటే కాలనీ' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత సుమారు ఎనిమిదేళ్లకు వచ్చిన రెండో భాగం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అరుల్ నిధి ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సీక్వెల్‌లో పలు కీలక పాత్రలు కథకు బలాన్ని చేకూర్చాయి. ఇప్పుడు మూడో భాగంతో దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు ఎలాంటి భయానక ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. పొంగల్ బరిలో ఈ హారర్ ఫ్రాంచైజీ ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి!

